

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి


శుక్రవారం 12 డిసెంబర్ 2025



# రైతుల అభివృద్ధికి కృషి

తెలుగుదేశం పార్టీనేత, శ్రీకాళహస్తి ఏఎంసీ చైర్మన్

## రంగినేని చెంచయ్య నాయుడు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రంగినేని చెంచయ్య నాయుడు, తన ఎన్నిక అనంతరం మీడియాసమావేశంలో కృతజ్ఞతా భావంతో స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగానే సత్యప్రసాద్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, కూటమి ప్రభుత్వం, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం నా వ్యక్తిగతంకాదు మన శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకులు, కార్య కర్తలు అంకితభావం, కష్టం, నిబద్ధత కలగలిపిన ఫలితం అని చెంచయ్య నాయుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి పరి పాలనలో తెలుగుదేశం పార్టీలో ఇదే బాధ్య తలు నిర్వహించాను. తెలుగుదేశం పార్టీలో మొదటి నుండి క్రమశిక్షణ, అదే పట్టుదలతో పనిచేస్తాను. ఆయన స్పష్టం చేస్తూ పని చేసుకునే వాడికి చిన్న పదవీ, పెద్ద పదవీ అనే తేడా లేదు. నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితులలో వమ్ము చేయను శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు అందరికీ అందు బాటులో ఉంటాను అని తెలిపారు.



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం

## ధర్మకర్తల మండలి సమావేశం

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026 సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భంగా పలు అంశాలకు ఆమోదం తెలిపారు.

8 లో

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:

## టీటీడీ చైర్మన్‌ని కలిసిన శ్రీశైలం దేవస్థానం పాలకమండలి చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును హైదరాబాద్ లోని టిటిడి చైర్మన్ కార్యాలయంలో గురువారం శ్రీశైలం దేవస్థానం పాలక మండలి చైర్మన్ పి.రమేష్ నాయుడు, బోర్డ్ సభ్యులు కలిసారు. శ్రీశైలం దేవస్థానం అభివృద్ధికి టిటిడి సహకారం అందించాలని కోరారు. శ్రీశైలంలో నూతనంగా కాటేజ్‌ల నిర్మాణానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం దేవస్థానంను సందర్శించి దేవస్థాన అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

శ్రీశైలం దేవస్థానం పాలక మండలి చైర్మన్, సభ్యుల అభ్యర్థనను టిటిడి బోర్డు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తానని టిటిడి బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్‌ను సత్కరించి, శ్రీశైలం దేవస్థానం స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.



## ఏపీఎస్పీడీసీఎల్‌లో 25మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

5 లో

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఎపిఎస్పిడిసిఎల్ పరిధి లో 25 మంది అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

## చలి పంజా... గజగజలాడుతున్న వృద్ధులు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చలి పంజా జిల్లా ప్రజలపై విసురుతోంది. దీంతో వృద్ధులు, మధ్య వయస్కులు గజగజలాడుతు న్నారు. ఏడాది వర్షాలు సమృద్ధిగా పడడం, రెండు తుపానులు వెంట వెంటనే రావడంతో చెరువుల్లోకి నీరు సమృద్ధిగా చేరింది. ఉష్ణోగ్రత లు జిల్లాలో కనిష్ట

మిగతా 2లో

# జిల్లాలో అర్హులైన 2,68,066 మందికి పెన్షన్లు పంపిణీ

## జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** పారదర్శకంగా ఎన్టీఆర్ భరోసా అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు తెలియజేసారు. ఏపీసచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజి స్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు, ఆర్టీసీ, ధాన్యం సేకరణ, రైతులకు సేవలు,తదితర ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తిస్థాయి, కలెక్టర్ల కాన్ఫరెన్స్ సంసిద్ధత అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ సుమిత్‌కుమార్ సీఎస్‌కి వివరిం చారు. సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య సేవలు వంటి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సేవల లోనూ అవినీతికి తావులేకుండా ప్రజల సంతృప్తిస్థాయిని పెంచేలా అధికారులు పనిచేయాలని, లబ్ధిదారుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వ కంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పెన్షన్లను లబ్దిదారు లకు ఇంటివద్దే అందించాలని, అవినీతికి తావులేకుండా లబ్ధిదారులతో

మిగతా 2లో



## కమిటీ సభ్యులు కాలవ్యవధి పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ వినియోగదారుల సహకార దుకాణాల లిమిటెడ్ పరిధిలో తిరుపతి జిల్లాకు నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీలోని ప్రస్తుతం పనిచేస్తున్న ముగ్గురు సభ్యుల పదవీకాలాన్ని మరో ఆరునెలల పాటు పొడిగిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. కో ఆపరేటివ్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం ఉన్న ముగ్గురు సభ్యుల నాన్ అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీ పదవీకాలాన్ని శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ కన్స్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్లో కొనసాగించాలని ఆ ప్రకటనలో ప్రభుత్వం ఆదేశించింది.

## జిల్లా కోసం ఉద్యృతంగా జేఏసీ ఆందోళన

### నినాదాలతో అట్టుడికిన పట్టణం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరును జిల్లా చేయాలంటూనినాదాలతో గూడూరు గడియారం స్థంభం పట్టణం అట్టుడికింది. పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో గూడూరును జిల్లా చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు గురువారం 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలలో ఎస్వీ ఆర్ట్స్ అండ్ సైన్స్



కళాశాల విద్యార్థులు కూర్చున్నారు. ఈ దీక్షలకు కళాశాలల కరెస్పాండెంట్స్ శంకర్ రెడ్డి, కెఆర్ రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మహబూబ్ బాషా, పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగిలాల భాస్కర్, హరి బల్లా, వేమయ్య, నాయకుల ఫయాజ్, సీపీఐ నాయకులు శశి కుమార్, బీఎస్పీ నాయకులు భాస్కర్ గౌడ్, లేబాకు సుబ్బయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, నాగేశ్వర్ రావు, ఏఐటీయూసీ నారాయణ, ఆటో యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. జేఏసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ బీ. దశరథ రామిరెడ్డి, మాట్లాడుతూ దీక్షల్లో కూర్చున్న కళాశాల విద్యార్థులకు అభినందించారు. పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మహబూబ్ బాషా మాట్లాడుతూ గూడూరును తిరుపతిలో కలపడం వలన అత్యధికంగా ఇబ్బంది పడుతున్నది విశ్రాంత ఉద్యోగులేనన్నారు. గూడూరులో 1600 మంది విశ్రాంత ఉద్యోగులు ఉన్నట్లు తెలిపారు. జేఏసీ ఉద్యమానికి తమ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. అలాగే సోమవారం 15వ తేదీన దీక్షల్లో కూర్చుంటామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగిలాల భాస్కర్, హరి బల్లా, నాయకుల ఫయాజ్ తదితరులు మాట్లాడుతూ మన డిమాండ్ జిల్లా సాధన గానే ఉండాలన్నారు. రాజంపేట, ఆదోని ప్రాంతాల ప్రజలు జిల్లా కోసం పోరాడుతున్నారని, అన్ని వనరులు, వసతులు ఉన్న గూడూరును జిల్లా చేసేందుకు, ప్రజాభీష్టాన్ని, ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు పాలకులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు గూడూరును జిల్లా చేయాలని శిబిరంలో కూర్చున్న నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ జమాలుల్లా, ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు శివరామి రెడ్డి, మీడియా ప్రతినిధి వెంకటయ్య, సుబహాన్ జేఏసీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజలు ఆ దేవుని ఆశీస్సులతోనే సేవ చేసుకునే



భాగ్యంకలిగిందని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఫ్రీ క్రిస్మస్ వేడుకలను ఎంఎల్ఏ సునీల్‌కుమార్ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని అన్ని మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు ఫాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంఎల్ఏ దంపతులు ఫాస్టర్లు అందరికీ నూతన బట్టలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెద్దలు కొండేపాటి గంగాప్రసాద్ ఆశీస్సులతోనే తాను నియోజకవర్గ ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని పేర్కొన్నారు. అదే విధంగా గూడూరుకు చెందిన వ్యాపారవేత్త చదలవాడ హరిప్రసాద్ పట్టణ ప్రజల ఆదరాభిమానాలు తానెన్నటికీ మరిచి పోనని తెలిపారు. తనను ఆదరించి అండగా నిలిచిన అందరికీ విధేయుడుగా ఉంటూ సేవ చేయడంలో వెనకడుగు వేయనని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, పెంచలకోన దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ తానంకి నానాజీ, ఎంఎల్ఏ సతీమణి సంధ్య, నాయకులు శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, కొండూరు వెంకటేశ్వర్లురాజు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, నల్లపురెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, మట్టం శ్రావణి, ఇజ్రాయేల్‌కుమార్, చంద్రమౌళినాయుడు, మస్తాన్‌నాయుడు, ఆడిటర్ రామచంద్రరావు, అబ్దుల్ రహీమ్, గుండాల లీలావతి, నెల్లటూరు చిరంజీవి, సుప్రజ, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లాలో అర్హులైన 2,68,066 మందికి పెన్షన్లు పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

మర్యాదపూర్వకమైన ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ సేవలు గురించి ప్రజలలో అవగాహన కలిగించి, దళారీ వ్యవస్థ, అవినీతికి తావు లేకుండా రిజిస్ట్రేషన్ సేవలుండేలా కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ సామాజిక పెన్షన్లను సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పంపిణీ చేయుచున్నామని, పారదర్శకంగా ఎన్టీఆర్ భరోసా వివిధ సామాజిక భద్రత పెన్షన్లు అర్హులైన జిల్లాలో, నవంబర్ మాసంలో- 2,68,066 మందికి, 114.80 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది వివరించారు. జిల్లాలో రేషన్ పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలతో పాటు రైతులకు ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి మరింత పెంచేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీదేవి, డిపిఓ సుధాకర్, డిఎస్ఓ శంకరన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చలి పంజా... గజ గజలాడుతున్న వృద్ధులు

(మొదటిపేజీ తరువాయి)

స్థాయికి చేరుకున్నాయి. దీంతో పగలంతా స్వల్ప ఉష్ణోగ్రతను ప్రజలు ఎదుర్కొన్నప్పటికీ, సాయంత్రం ఆరు గంటలు దాటిందంటే బయటకు రావడానికి ప్రజలు జంకుతున్నారు. వ్యాపారస్తులు తమ వ్యాపార కార్యక్రమాలను ముందుగానే ముగించుకుని ఇళ్లకు చేరుకుంటున్నారు. రాత్రులందు చలి పంజా విసురుతోంది. చలికి ప్రజలు ఇళ్లకే పరిమితైపోతున్నారు. వెచ్చదనానికి తమకు ఇష్టమైన రీతుల్లో చలిమంటలు, వెచ్చని దుస్తులు లతో చలి నుండి రక్షించుకుంటున్నట్లు కొంతమంది తెలియజేస్తు న్నారు. ఏది ఏమైనప్పటికీ చలి పంజా జిల్లా ప్రజలపై ప్రభావం చూపుతోందని పలువురు అంటున్నారు. దట్టమైన మంచు ఉండడంతో వ్యాధులు ప్రజలే ప్రమాదం ఉందని ప్రజలు అంచనా వేస్తున్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు పవన్ ఇచ్చిన హామీని అమలు చేయండి

### తిరుపతి ఎమ్మెల్యేకి ఏపీఈసిఇఇ విజ్ఞప్తి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని 2024 ఎన్నికలకు ముందు ప్రస్తుత డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఈసిఇఎ జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ్యం సుధాకర్ తిరుపతి శాసనసభ్యుడు ఆరణి శ్రీనివాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం తిరుపతి ఎమ్మెల్యే నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి అసోసియేషన్ నేతలతో కలిసి వెళ్లి వినతిపత్రం అందజేశారు. సుధాకర్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో కూడా తాము విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ పవన్‌కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. దానికి స్పందించిన పవన్ కళ్యాణ్ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కచ్చితంగా మీ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.హుదూద్,తితిలి తుఫానులు, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు తమ విధులను



పరిపూర్ణంగా నిర్వహించారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 27,000 మంది విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి 10 నిమిషాలు సమయం ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీనివాసులను కోరామన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కచ్చితంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలవడానికి సమయం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గుణశేఖర్, చిత్తూరు జిల్లా జనరల్ సెక్రెటరీ దివాకర్ రెడ్డి,తిరుపతి పట్టణ అధ్యక్షుడు వెంకటరత్నం,ప్రధాన కార్యదర్శి చంద్ర, జిల్లా నాయకులు హరికృష్ణ, కుబేర్ పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర అభివృద్ధిపై సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఏపీ సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఆర్ అండ్ బి, ఏపీఎస్ ఆర్టీసీ, రిజిస్ట్రేషన్‌శాఖ, అగ్రికల్చర్, కలెక్టర్ల సమావేశంనకు సంబంధించి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించగా తిరుపతి జిల్లా నుండి కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, డిఆర్‌డిఏ పిడి శోభన్ బాబు, సిపిఓ వెంకటేష్, డిఎస్ఓ రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జనసేన జనవాణికి 102 వినతులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి 102 వినతులు అందాయి. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వీటిలో రెవిన్యూ విభాగానికి సంబంధించి 39 వినతులు వచ్చాయి. వీటిలో ఎక్కువ భాగం రేషన్ కార్డులు, ఇంటిపట్టాలు, ప్రభుత్వ భూఆక్రమణలకు సంబంధించినవి అన్నీ. కాగా మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 22 వినతులు అందాయి. పోలీస్ విభాగానికి సంబంధించి 9, డిఎంఎచ్ఓకు సంబంధించి 8, టిటిడికి సంబంధించి 7, కలెక్టర్‌కు సంబంధించి 3, ఆర్డీఓ కు ఒకటి, సబ్ రిజిస్ట్రర్‌కు ఒకటి, ఆర్టీసీకి ఒకటి, హౌసింగ్‌కు సంబంధించి మూడు, టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి రెండు, మెప్మాకు సంబంధించి రెండు, విద్యా శాఖకు సంబంధించి ఒకటి, మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగానికి సంబంధించి ఒక వినతి ప్రజల నుంచి అందాయి. జనవాణి కార్యక్రమాన్ని ఇకపై నెలలో మొదటి శనివారం, మూడవ శనివారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అధికారులను సమన్వయం చేసుకుని ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. అధికారుల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపి వాటి పరిష్కరి స్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. జనవాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సహాయ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, ఎస్పిడిసియల్ ఏడి ఆంజనేయులు, ఏఈ ఉమాపతి, మెప్మా సీఎంఎం కృష్ణవేణి, అలిపిరి ఎస్ఐ లోకేష్ పాల్గొన్నారు.



## నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకారం



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా కె.బి.చందనప్రియ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండలంలో ఎస్సైగా పనిచేసిన పరశురాముడు ఇటీవల సీఐగా ప్రమోషన్ పొందడంతో గత మూడు నెలలుగా ఎస్సై పదవి ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ఉత్తర్వుల మేరకు చిత్తూరు వెస్ట్ పోలీస్ స్టేషన్లో ప్రొబేషనరీ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చందన ప్రియను బైరెడ్డిపల్లి ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వుల ప్రకారం గురువారం ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు.

## టీడీపీ మండల అధ్యక్షులు, కార్యదర్శి సుడిగాలి పర్యటన

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని తీర్థం, గడ్డురు, కైగల్ పంచాయితీలలో పర్యటించారు. గడ్డురు పంచాయతీ సచివాలయంలో ఉలవల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా కైగల్ గ్రామంనందు పాఠశాలను సందర్శించి, పాఠశాలలో ఉన్నటువంటి ఇబ్బందులు పిల్లలను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. తీర్థంలో జరుగుతున్నటువంటి అభివృధి పనులు పరిశీలించి, తగుసూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 3 గ్రామాల టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## నిరుపేద వైద్య ఖర్చులకు రాజనేని సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గూడూరు మండలం విందూరు గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ బాషాకు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బాష దురదృష్టవసాత్తు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకుంటున్నాడు, అతని వైద్య ఖర్చుల కోసం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంలో రూ.30వేలను రాజునేని వెంకటేశ్వర్లునాయుడు ద్వారా అందించారు.



## వృద్ధాశ్రమంలో రోటరీ ఆధ్వర్యంలో అన్నదానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని శ్రీసాయిరాం చారిటబుల్ ట్రస్ట్ నందు రోటరీ వెస్ట్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గురువారం పోచారెడ్డి ధనుంజయరెడ్డి, పోచారెడ్డి సుమన్ కుమార్ రెడ్డి దువ్వూరు రమణారెడ్డిల జ్ఞాపకార్థం దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి దాతృత్వంతో ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్‌క్లబ్ ద్వారా పేద ప్రజలను ఆదుకునేందుకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రాఘవరెడ్డి, సీనియర్ రొటేరియన్స్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, రామ్మోహనరావు, వాసు గౌడ్, బండి ధనుంజయ రెడ్డి, నాసిన నాగులు, సిద్ధారెడ్డి, చోళవరం గిరిబాబు పాల్గొన్నారు.



## చిల్లకూరులో ఎమ్మెల్యే ప్రజా దర్బార్

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి కోరారు. శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తోపాటు పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజి మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర రెడ్డిలు కూడా పాల్గొంటారన్నారు. అన్ని శాఖల మండలాధికారులు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు మీ సమస్యలను అర్జీ రూపంలో వ్రాసుకుని, మీఅర్జీతో పాటుగా ఆధార్ కార్డు జిరాక్స్ జతచేసి, మీ మొబైల్ నంబర్ ను రాసుకుని తప్పక తీసుకురావాలని సూచించారు.

## బాల్య వివాహాల నిరోధానికి అవగాహన

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** బాల్యవివాహాల అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం తిక్కవరం ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుకమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాల కారణంగా కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కిశోరి బాలికలు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి వర్కర్లు పద్మమ్మ, తిప్పమ్మ, రోజ, రమణమ్మ, చంద్రమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.




## డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఎస్వీయూ పరిధిలో డిగ్రీ నాల్గవ సెమిస్టర్ ఫలితాలను గురువారం విడుదల చేసినట్లు వర్సిటీ పరీక్షల డీన్ ప్రొఫెసర్ సురేంద్ర బాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఫలితాల కోసం వర్సిటీ అధికారిక వెబ్సైట్ ను సంప్రదించాలని సూచించారు.

## జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని పలు కీలకసూచనలు చేశారు. గురువారం ఉదయం జరిగిన సమావేశంలో జిల్లా పరిపాలనలో పారదర్శకత, సమన్వయం, బాధ్యతా నిబద్ధత పెంపు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్సీ అధికారులను కోరారు. అన్ని శాఖల ప్రధాన అధికారులు డీవీఎంసీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్‌ని కోరారు. హెచ్వోడీల గైర్హాజరు వల్ల ప్రజాసమస్యల పరిష్కారం ఆలస్యమవుతోందన్నారు. వచ్చే సమావేశాల నుంచి అన్ని మండలాల తహసీల్దార్లు, పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు ఆన్‌లైన్ ద్వారా సమావేశానికి తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఎమ్మెల్సీ కోరారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఉన్న అంబేద్కర్ భవనాల ప్రస్తుత పరిస్థితి, కొత్తభవనాల కోసం కేటాయించిన స్థలాల వివరాలు సోషల్ వెల్ఫేర్ శాఖ తక్షణం సమర్పించాలన్నారు. సోషల్ వెల్ఫేర్‌హాస్టల్స్‌లో పాడుబడిపోయిన, ప్రమాదకరస్థితిలో ఉన్న భవనాలను తక్షణమే కూల్చివేయడానికి డెమోలిషన్ అనుమతి ఇవ్వాలన్నారు. జిల్లా శాంతి భద్రతల వ్యవస్థ బలోపేతం కోసం డీఎస్పీలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ తప్పనిసరిగా నెలకు ఒకసారి సమావేశం కావాలని కోరారు. డీవీఎంసీ సభ్యులు ప్రతివారం ఒక సోషల్‌వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించి అక్కడి వసతు లు, భద్రత, విద్యార్థుల సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్సీ కోరారు. ఈ సమావేశంలో కలెక్టర్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ చైర్మన్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వెజండ్ల, జాయింట్ కలెక్టర్, డిఆర్వో, సోషల్ వెల్ఫేర్ డిడి, ఆర్డీఓలు, డీఎస్పీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పది ఫలితాలలో  ఉత్తమ ఫలితాలు సాధిస్తాం

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** 2026వ సంవత్సరం రాష్ట్ర విద్యాశాఖ నిర్వహించే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయనున్నట్లు నూతన విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. విద్యాశాఖ బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన రాజేంద్రప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మార్చిలో  నిర్వహించనున్న పది పరీక్షలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయడంతో పాటు ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయుల సహకారంతో పని చేయనున్నట్లు తెలిపారు.



## వైభవంగా గ్రామదేవత ముత్యాలమ్మ జాతర

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దాసార్లపల్లి గ్రామం నందు గ్రామదేవత ముత్యాలమ్మ జాతరను గ్రామస్థులు వైభావంగా జరుపుకున్నారు. గ్రామంనందు నూతనంగా నిర్మించిన దేవస్థానము యందు ముత్యాలమ్మ విగ్రహ ప్రతిస్టించి 41 రోజులు గడచినా సందర్భంగా జాతర నిరహించారు. గ్రామస్తులు అమ్మవారిని బ్యాండు వాయిధ్యాల మధ్య ఊరేగింపు జరిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దీపాలు మోసి మొక్కు చెల్లించుకున్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. చిన్నపిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.





## అవార్డులతో వరల్డ్ ఎక్సలెన్స్ రికార్డు

**గూడూరు, మేజర్‌న్యూస్:** విద్య, సాహిత్య, కళా రంగాల్లో తనదైన సేవలతో గూడూరు మండల పరిధిలోని విందూరు జడ్పీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత కొండూరు వెంకటేశ్వర రాజుకు వరల్డ్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైనారు. ఐఎస్ఓ గుర్తింపు కలిగిన వివిధ జాతీయ అంతర్జాతీయ సామాజిక సేవా సంస్థల నుండి 228 అవార్డులను అందుకున్న వెంకటేశ్వర్లురాజుకు న్యూఢిల్లీ కేంద్రంగా పబ్లిష్ అవుతున్న వరల్డ్ ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డుకు ఎంపిక చేశారు. ఈ రికార్డుకు సంబంధించిన ధృవపత్రాన్ని గురువారం అందుకున్న వెంకటేశ్వర రాజును పలువురు కవులు ఉపాధ్యాయులు అభినందించారు.



## సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ పథకం ప్రారంభం

### పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని నల్లశెట్టిపల్లి గ్రామపంచాయతీలో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో రైతుల పొలాల్లో సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ ద్వారా చేపల పెంపకం పథకం ప్రారంభోత్సవంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో మూడు పంటల దిగుబడులు చేసే అవకాశం ఈ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ ద్వారా మీకు లభిస్తుంది. 10% భూమి మాత్రమే ఒక ఎకరం భూమిలో ఈపద్ధతిలో ఉపయోగించబడుతుంది. మిగిలిన 90% భూమిలో వ్యవసాయం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న వనరులను వినియోగించుకోవడం వల్ల ఒక రైతు వారి ప్రస్తుత సంపాదన నుండి అనేక ప్రయోజనాలు పొందవచ్చు. కావున ఈ పథకాని ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి, ఐరాల మండల అధ్యక్షులు, వెంకటేష్ చౌదరి, హరిబాబు నాయుడు, చైర్మన్ భాస్కర్‌నాయుడు, క్లస్టర్‌ఇంచార్జీ మోహన్‌నాయుడు, తవణంపల్లి మాజీఅధ్యక్షులు దిలీప్ నాయుడు, సునీల్ చౌదరి, ప్రధాన కార్యదర్శి గాంధీ, యువనాయకులు కిరణ్ చౌదరి, గోపియాదవ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.





## వైకుంఠ ఏకాదశి సంబంధించి భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**తిరుపతిబ్యూరో, చంద్రగిరి మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి దర్శనార్థం భక్తులకు ఆన్లైన్ టోకెన్ సేవలను టీటీడీ ఏర్పాటు చేసి ఉన్నది ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, క్యూ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించేందుకు గురువారం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ సంయుక్తంగా పర్యటించారు. శ్రీనివాస మంగాపురం ఆలయం, శ్రీవారి మెట్టు, అలిపిరి పాదాలు, టోల్ గేట్, మొదలగు ప్రాంతాలు, క్యూ లైన్ ఎంట్రీ పాయింట్లు, పార్కింగ్ భక్తులు చేరుకునే ఇతర ప్రాంతాలను విస్తృతంగా పరిశీలించారు. పర్యటన సందర్భంగా వారు భక్తులకు అనుగుణంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది నియామకం, ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ మార్గదర్శకాలు, అత్యవసర సేవలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, కంట్రోల్ రూమ్ మానిటరింగ్ వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకంగా అదనపు సిబ్బందిని మొబిలైజ్ చేసి, ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. భక్తుల భద్రత దృష్ట్యా మెట్టు మార్గాల్లో లైటింగ్, సీసీ కెమెరాలతో పాటు డ్రోన్ పర్యవేక్షణను కూడా ఏర్పాటు చేస్తున్నామని అలాగే సంయుక్తంగా టిటిడి-పోలీస్ పెట్రోలింగ్ బృందాలు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని,అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమీక్షలో అదనపు ఎస్పీలు రవిమనోహర చారి (శాంతి భద్రతలు) శ్రీనివాసుల రావు, (ఏఆర్) డిఎస్పీలు బక్తవచలం ఈస్ట్, చంద్రశేఖర్ ఏ.ఆర్, విజిఓలు సురేంద్ర, గిరిధర, సి.ఐ లు మద్దయ్య ఆచారి, ఎస్.బి, రామకిశోర్ అలిపిరి, టిటిడి ,విజిలెన్స్ బృందాలు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జి మొబైల్స్ అందజేసిన కలెక్టర్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు నూతన శాంసంగ్ 5%+% మొబైల్స్ అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో 2,492 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు (ఏ డబ్ల్యు డబ్ల్యు), 97 మంది సూపర్‌వైజర్లకు, 12 మంది బ్లాక్ కో-ఆర్డినేటర్లకు నూతన శాంసంగ్ 5G మొబైల్ ఫోన్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సంక్షేమం, పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కో ఆర్డినేటర్ లకు 5%+% మొబైల్ ఫోన్లను అందజేయడం జరిగిందని, అంగన్‌వాడీ కార్యకర్తలు విధి నిర్వహణలో భాగంగా చేస్తున్న సేవలను అభినందించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు సంబంధించిన వివరాలు నమోదు, ప్రభుత్వ పథకాల అమలులో సమర్థతను పెంచడానికి ఈ మొబైల్స్ ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మొబైల్ ఫోన్స్ ధర ఒక్కొకటి రూ.14000 వంతున మొత్తం 2601 మొబైల్స్ కి సుమారుగా రూ.3.64 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. అధునాతన మొబైలు ఫోన్ లు వినియోగించుకుని రోజువారీ విధులలో వేగం పెంచి పారదర్శకంగా లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని అంగన్‌వాడీ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మొబైల్ పంపిణీ ద్వారా జిల్లాలో సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ మరింత సులభతరం అవుతుందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిణి వసంత బాయి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిణి వసంత బాయి, నోడల్ ఆఫీసర్ వాసంతి, రేణిగుంట సిడిపిఓ కృష్ణవేణి అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులపై భద్రతా ప్రమాణాలను పెంచాలి

### - ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదాల తీరు, నివారణ చర్యలు, హైవే ట్రామా కేర్ సెంటర్లు, గోల్డెన్ అవర్ వైద్య సహాయంపై ఎంపీ అడిగిన ప్రశ్నలకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిచ్చారు. కేంద్రం సమాధానం దేశంలో 2019-23 మధ్య ఏటా సుమారు 4.3 నుండి 4.6 లక్షల ప్రమాదాలు జరుగుతున్నాయని ఎన్‌సీఆర్‌బీ గణాంకాలను మంత్రి వెల్లడించారు. ప్రమాద నివారణకు 4ఇ విధానం (ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ కేర్) అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా 196 ట్రామా కేర్ సెంటర్లను ఆమోదించామని పేర్కొన్నారు. ఈ సమాధానంపై స్పందించిన ఎంపీ గురుమూర్తి క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను వివరిస్తూ కేంద్ర మంత్రికి ప్రత్యేక లేఖ రాశారు. అతివేగం - ప్రమాదాలు2023లో జరిగిన 4.64 లక్షల ప్రమాదాల్లో, 2.85 లక్షల ప్రమాదాలు అతివేగం వల్లే జరిగాయని ఎంపీ గుర్తుచేశారు. జాతీయ రహదారులపై స్పీడ్ డిటెక్షన్ సిస్టమ్‌లు పనిచేయకపోవడం వల్లే నియంత్రణ లోపిస్తోందని తెలిపారు. మౌలిక సదుపాయాల కొరత బ్లాక్‌స్పాట్‌ల వద్ద సరైన సైనేజీలు, లైటింగ్ లేకపోవడం ప్రధాన సమస్యగా ఉందని పేర్కొన్నారు. వైద్య సేవలలో జాప్యంప్రభుత్వం ఆమోదించిన 196 ట్రామా కేర్ సెంటర్లలో చాలా వరకు నిపుణుల కొరతతో పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని, టోల్ ప్లాజా అంబులెన్స్‌లలో జీపీఎస్ లేకపోవడం వల్ల 'గోల్డెన్ అవర్'లో చికిత్స అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాష్‌లెస్ చికిత్స ఈ పథకం మంచిదే అయినప్పటికీ, ప్రజలకు అవగాహన లేకపోవడం, ఆసుపత్రుల ఎంపానెల్మెంట్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని తెలిపారు. డిమాండ్లుతక్షణం జాతీయ రహదారులపై 'స్వతంత్ర రోడ్డు భద్రత ఆడిట్ నిర్వహించాలని, ట్రామా సెంటర్లను బలోపేతం చేయాలని, అత్యవసర సేవలను 'రియల్ టైమ్ మానిటరింగ్' చేయాలని ఎంపీ కేంద్ర మంత్రిని కోరారు.



## ఏపీలో వైద్య విద్యా రంగాన్ని కాపాడాలి - పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి డిమాండ్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ వైద్య విద్యా రంగంలో నెలకొన్న ప్రస్తుత సంక్షోభంపై ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటు సమావేశాలలో భాగంగా మంగళవారం అత్యంత ముఖ్యమైన ప్రజా సమస్యలు ప్రస్తావించే అధికరణ 377 కింద రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశాన్ని ప్రస్తావించారు. ప్రజల ధనంతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యను విస్తరించాలనే సదుద్దేశంతో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేయడం జరిగింది. వీటిలో ఇప్పటికే 7 కాలేజీల నిర్మాణాలు పూర్తయ్యాయని, మరికొన్ని చివరి దశలో ఉన్నాయని ఎంపీ గుర్తు చేశారు. అయితే, నిర్మాణాలు పూర్తయి సిద్ధంగా ఉన్న కాలేజీలకు కూడా అనుమతులు ఇవ్వడంలో జరుగుతున్న అనవసర జాప్యం అత్యంత దురదృష్టకరమని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాప్యం కారణంగా, ఈ విద్యాసంవత్సరంలో సుమారు 1000కి పైగా ఎంబీబీఎస్ సీట్లను కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతోమంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుండటంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఎంపీ తెలిపారు. ప్రైవేట్ యాజమాన్యాలు కేవలం లాభాపేక్షతో పనిచేస్తాయని, అదే జరిగితే పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల్లో ప్రజలకు వైద్య సేవలు దూరమవుతాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో, కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఎంపీ డిమాండ్ చేశారు. సిద్ధంగా ఉన్న ప్రభుత్వ కాలేజీలకు వెంటనే అనుమతులు మంజూరు చేసి, ఏపీలో ప్రభుత్వ వైద్య విద్యా రంగాన్ని రక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## తిరుపతి, తిరుమల స్థానికులకు ఈ-డిప్ ద్వారా వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు

**- ఈ నెల 27 నుండి 29 వరకు ఈ-డిప్ నమోదుకు అవకాశం - 31వ తేదిన టోకెన్లు కేటాయింపు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల్లో జనవరి 6, 7, 8వ తేదీల్లో రోజుకు 5వేల టోకెన్ల చొప్పున తిరుమల, తిరుపతి, రేణిగుంట, చంద్రగిరి ప్రాంతాల వారికి స్థానికుల కోటా కింద కేటాయించాలని టీటీడీ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో డిసెంబర్ 27వ తేది ఉదయం 10 నుండి 29 వ తేది సాయంత్రం 5 గంటల వరకు ఈ- డిప్ నమోదుకు టీటీడీ అవకాశం కల్పించనుంది. తిరుమల, తిరుపతి, రేణిగుంట, చంద్రగిరికి చెందిన స్థానికులు పైన పేర్కొన్న తేదీల్లో 1o3 విధానంలో ఈ-డిప్ కోసం టీటీడీ వెబ్ సైట్, మొబైల్ యాప్, వాట్సాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. డిసెంబర్ 31న మధ్యాహ్నం 2 గంటలకు ఈ-డిప్ ద్వారా టోకెన్లు కేటాయించడం జరుగుతుంది. ఇందులో రోజుకు తిరుపతి, రేణిగుంట, చంద్రగిరి స్థానికులకు 4500, తిరుమల స్థానికులకు 500 టోకెన్లు చొప్పున కేటాయించనున్నారు. ఈ విషయాన్ని గమనించి స్థానికులు టోకెన్ల కోసం ఈ-డిప్ ద్వారా నమోదు చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది.

## అటల్ మోదీ సుపరిపాలన యాత్ర విజయవంతం చేయండి

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా వారి సేవలకు గుర్తుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్. మాధవ్ సారథ్యంలో చేపడుతున్న అటల్ మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేయాలని కోలా ఆనంద్ బీజేపీ కార్యకర్తలును కోరారు. శ్రీకాళహస్తి పట్టణం బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోలా ఆనంద్ పాల్గొన్నారు. కోలా ఆనంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ 14 వ తేదిన సాయంత్రం 3.00 గంటలకు రేణిగుంట మండలం మల్లి గుంట నేషనల్ హైవే సర్కిల్ వద్ద విగ్రహ ఆవిష్కరణ, బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కోలా గోవర్ధన్, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, పట్టణ అధ్యక్షులు ఆర్ హరీష్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞాశ్రీ, కన్నా వెంకటేశ్వర్లు, కుప్పు ప్రసాద్, యుగంధర్, గోవర్ధన్, శ్రీపురం సుధాకర్, సీనియర్ నేతలు చిలకా రంగయ్య, మద్దు వాసు యాదవ్, కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢిల్లీ కుమార్ రెడ్డి, తానికొండ్ల భరత్, రామ్ ఉమా సింగ్, చెందు, రవి తేజ, తులసీ, ఇత్తడి మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడు మండలం ఎంపీపీగా ఆదిలక్ష్మి

**-9 మంది వైకాపా ఎంపిటిసీలు టీడీపీలో చేరిక**


**- అభినందించిన ఎమ్మెల్యే బొజ్జల**

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలో వైసీపీ ఎంపిటిసిలు 9 మంది తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సందర్భంగా మండల పరిషత్తి కార్యాలయంలో బలనిరూపణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆదిలక్ష్మి ఎంపీపీగా ఎన్నికయ్యారు. ఏర్పడి మండలం ఎంపిటీసీలు అందరు ఏకగ్రీవంగా ఆదిలక్ష్మిని ఎంపీపీగా ఎన్నుకున్నారు. వారిలో తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీపీని ఎన్నుకోవడం జరిగింది. ఎంపీపీగా పంగూరుకు చెందిన పి ఆదిలక్ష్మి ని ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, పి నాగరాజు నాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది.



# 100 డెస్ యాక్షన్ ప్లాన్‌పై డీఈఓ ఆకస్మిక తనిఖీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పది పరీక్షలలో 100 శాతం ఫలితాలు సాధించేందుకు జిల్లా వ్యాప్తంగా వంద రోజులు యాక్షన్ ప్లాన్ ను అన్ని పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గురువారం వందరోజుల యాక్షన్ ప్లాన్ నిర్వహణపై పాకాల మండలంలోని ప్రభుత్వ హైస్కూలలో డీఈవో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిలో వెనుకబడిన తరగతులలో విద్యాబోధనపై ఉపాధ్యాయులతో ఆయన సమీక్షించారు. ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్నం భోజన పథకం రిజిస్టర్ ను ఆయన సమీక్షించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల హాజరు విషయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం వ్యవహరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల నుంచి పది పరీక్షలకు హాజరయ్యే 130 మంది విద్యార్థుల వివరాలను ప్రభుత్వానికి వెల్లడించడంలో ఉపాధ్యాయులు విఫలం చెందిన పై ఆయన సీరియస్ అయ్యారు. గణిత ఉపాధ్యాయులు తమ సబ్జెక్టులో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై సో కాజు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా వందరోజుల యాక్షన్ ప్లాన్ పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తక్కువ అని హెచ్చరించారు.



# పరిశ్రమలకు ఊతమిచ్చే సంస్కరణలు తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వం : ఎంపీ దగ్గుమళ్ళు

- నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే పీఎంకేఎస్‌వై ఫుడ్ పార్క్ ప్రాజెక్టులు
- ఆంధ్ర ప్రదేశ్ కు మంజూరైన మూడు పి ఎం కే ఎస్ వై ఫుడ్ పార్క్ ప్రాజెక్టులు
- భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలకు ఊతమిచ్చే సంస్కరణలు తీసుకొస్తూ.., దేశ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపే పీఎంకేఎస్‌వై ఫుడ్ పార్క్ ప్రాజెక్టుల స్థాపనకు పూనుకోవడం హర్షనీయమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు భారత ప్రభుత్వ కృషిని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్కు మూడు %ూవీఖూ% ఫుడ్ పార్క్ ప్రాజెక్టులను ముంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరులో శ్రీని మెగా ఫుడ్ పార్కు ఏర్పాటు చేయడం పై ఆనందం వ్యక్తం చేశారు.న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన క్రింద ఆమోదించబడిన మెగా ఫుడ్ పార్క్ ప్రాజెక్ట్‌ల జాబితా, ప్రాజెక్ట్ పూర్తి అయ్యే అంచనా సమయం, ప్రారంభం నుండి వాటి కార్యాచరణ స్థితి..అలాగే ప్రతి మెగా ఫుడ్ పార్క మొత్తం ప్రాజెక్ట్ వ్యయం, ఈ మెగా ఫుడ్ పార్క్‌లకు సంబంధించి ఆమోదించబడి, విడుదల చేసిన మొత్తం ఆర్థిక సహాయం, అదేవిధంగా మెగా ఫుడ్ పార్క్‌ల ద్వారా పొందిన మొత్తం ప్రైవేట్ పెట్టుబడి, ఈ మెగా ఫుడ్ పార్క్‌ల వల్ల ఉత్పన్నమైన ఉపాధి.., పార్క వారీగా లిఖిత పూర్వకంగా వివరాలను కోరారు.దీనికి తక్షణం స్పందించిన కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్నీత్ సింగ్.., మెగా ఫుడ్ పార్క్‌లకు సంబంధించిన సమాచారాన్ని లిఖిత పూర్వకంగా అందించినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గురువారం మీడియాకు తెలియజేసారు.మెగా ఫుడ్ పార్క్‌ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్‌ను కల్పించడంఅన్నదాతలకు ఆదాయం పెంచడం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం,ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధి చెందేందుకు వీలవుతుందని ఆయన తెలిపారు. 2008 నుంచి 2021 వరకూ ప్రధానమంత్రి కిసాన్ సంపద మెగా ఫుడ్ పార్క్ స్కీం అమలైందని, మెగా ఫుడ్ పార్క్ అమలు, యాజమాన్యం, నిర్వహణ బాధ్యత స్పెషియల్ పర్పస్ వెహికల్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ తో ఉంటుందనీ,పథకం మార్గదర్శకాల ప్రకారం, అంతిమ ఆమోదం తేదీ నుండి ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడానికి 30 నెలల గడువు ఇస్తుందని కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఏపీఎస్పీడీసీఎల్‌లో 25మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో 25 మంది అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.సంస్థ పరిధిలోని వివిధ సర్కిల్స్ లో విధులు నిర్వహిస్తూ అవినీతి ఆరోపణలు,ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, అనధికారికంగా పనులను చేపట్టడం, విధి నిర్వహణలో అలసత్వం,ఎసిబి కేసులు,నిబంధనలను పాటించకపోవడం తదితర అంశాలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-1,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు-5, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/అసిస్టెంట్ ఇంజ నీర్-13, జూనియర్ ఇంజనీర్-1, లైన్ ఇన్స్పె క్టర్-1, లైన్ మ్యాన్-1, అసిస్టెం ట్ లైన్ మెన్-2. ఎనర్జీ అసిస్టెంట్-1లపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. తిరుపతి సర్కిల్ లో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ సీని యారిటీని పాటించకుండా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు,ట్రాన్స్ ఫార్మర్లను జారీ చేయడంతో పి. ఉత్తన్నకు 2 ఇంక్రిమెంట్లను (క్యుములేటివ్) నిలుపుదల చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. తిరుపతి సర్కిల్ లో విధులు నిర్వ హిస్తూ గోశాల, నీటి సరఫరా ప్లాంట్లకు అనధికారికంగా విద్యుత్ సర్వీసులను మంజూరు చేయడంతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. వసంతయ్యకు 2 ఇంక్రిమెంట్లను (క్యుములేటివ్) నిలుపుదల చేయడం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు / అసిస్టెంట్ ఇంజ నీర్లు వివిఎస్ గిరి, ఎస్. మెహబూబ్ బాషా, లైన్ ఇన్స్పెక్టర్ టి.డి. లక్ష్మీపతి, లైన్ మ్యాన్ ఎన్. రాధాకృష్ణ, అసిస్టెంట్ లైన్ మ్యాన్ బి. దామోదరం, ఎనర్జీ అసిస్టెంట్ కె. లోకేష్ లకు ఒక్కో ఇంక్రిమెంటును (క్యుములేటివ్) నిలుపుదల చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. తిరుపతి సర్కిల్లో విధులు నిర్వహిస్తూ సంస్థ నిబంధనలను పాటించకుండా ఉన్నత విద్యను అభ్యసించిన అంశంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సి.రవిచంద్రబాబు, ఎం. మోహన్ రావు,బి.వెంకటరమణ,వై. బాలగున్నయ్యలకు,కర్నూలు సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ విద్యుత్ సరఫరా పునరుద్ధరణ,లైన్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అసిస్టెంట్ ఇంజనీర్లు వై.గర్జప్ప,ఎన్. మద్దిలేటిలకు ఒక ఇంక్రిమెంటును (విఠౌట్ క్యుములేటివ్) ఎందుకు నిలుపుదల చేయకూడదో తెలపాలంటూ షోకాజ్ నోటీసును జారీ చేశారు.తిరుపతి సర్కిల్ లో విధులు నిర్వహిస్తూ అనధికారికంగా లైన్ను మార్చడం,విద్యుత్ పరికరాల నిర్వహణలో నిర్లక్ష్యం,అవినీతి ఆరోపణ అంశంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.ఎస్.ప్రసాద్, అసిస్టెంట్ లైన్ మ్యాన్ జి. సాంబశివలకు 3 ఇంక్రిమెంట్లను (క్యుములేటివ్) ఎందుకు నిలుపుదల చేయకూడదో తెలపాలంటూ షోకాజ్ నోటీసును జారీ చేశారు. కర్నూలు సర్కిల్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వపి ాస్తూ అనధికారికంగా విధులకు గైర్హాజరైన డి. ఖాజావలికి షోకాజ్ నోటీసును జారీ చేశారు. నెల్లూరు సర్కిల్ లో ఎసిబికి పట్టుబడిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. శివశంకరయ్యకు, కర్నూలు సర్కిల్ లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్. విశ్వశాంతి స్వరూప్ ఉన్నతాధికారుల ఆదేశాలను ప్రశ్నిస్తూ సమాజిక మాధ్యమంలో సందేశాలను పెట్టినందుకు, నెల్లూరు సర్కిల్ లోని డిస్ట్రిక్ట్ స్టోర్స్, గూడూరులో విద్యుత్ పరికరాల సంఖ్యను తప్పుగా నమోదు చేయడం అంశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శంకరయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ బి.మల్లికార్జునలకు, తిరుపతి సర్కిల్లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఎల్. చలపతిపై వ్యవసాయ విద్యుత్ సర్వీసులను జారీ చేయడంలో అవినీతి ఆరోపణలపై ఆర్టికల్స్ ఆఫ్ చార్జ్ ను జారీ చేశారు. నెల్లూరు సర్కిల్ లో జూనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహి స్తున్న వి. వెంకటేశ్వర్లుపై వచ్చిన అవినీతి ఆరోపణలు, గ్రానైట్ ఫ్యాక్టరీకి అనధికారికంగా సర్వీసును మంజూరు చేయడం, తన భార్య పేరుతోవున్న విద్యుత్ సర్వీసుపై బకాయిలు వున్నప్పటికీ సర్వీసును రద్దు చేయడం, విధులకు గైర్హాజరైన వాచ్‌మ్యాన్‌కు అటెండెన్స్ ఇవ్వడం అంశాలపై విచారణ అధికారిని నియమిస్తూ ఉత్వర్వును జారీ చేశారు.కడప సర్కిల్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన ఎన్. రాజశేఖర్ రెడ్డి కోర్టు కేసుకు సంబంధించిన అప్పీల్ ను సకాలంలో ఫైల్ చేయకపోవడంతో దీనిపై వివరణను సమర్పించాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు. నెల్లూరు సర్కిల్ లో ట్రైనింగ్ సెంటర్ లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ అనధికారిక కార్యక్రమాలను నిర్వహించారనే అభియోగంపై కె. హంజా నవాజ్ ఖాన్ పై నివేదికను సమర్పించాల్సిందిగా నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీర్ ను ఆదేశించారు. అంతేకాకుండా క్రమశిక్షణా చర్యలపై మరో ముగ్గురు ఉద్యోగుల అప్పీళ్ళను తిరస్కరించారు.మరికొన్ని కేసుల్లో విచారణ ప్రక్రియ కొనసాగుతోంది. విచారణ పూర్తయిన అనంతరం తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నారు.

# విద్యాసంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలి

- ఆర్ఐఓ కార్యాలయం ముట్టడి
- లోపాలపై విచారణ చేపట్టి కళాశాల గుర్తింపు రద్దు చేయాలి
- విద్యార్థి సంఘాల డిమాండ్


**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నారాయణ జూనియర్ కళాశాలలో జరిగిన దుర్ఘటనపై విద్యార్థి సంఘాలు కన్నెర్ర చేశాయి. ఈ మేరకు గురువారం నగరంలోని ఆర్ఐఓ కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మట్లాడుతూ చంద్రగిరి నారాయణ జూనియర్ కళాశాలలో యాజమాన్యం ఒత్తిడితో ఓ విద్యార్థి రెండవ అంతస్తు నుంచి కిందపడి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స



పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత దారుణం జరుగుతున్నా ఆర్ఐఓ ఆ కళాశాలపై విచారణ చేపట్టక పోవడం దారుణమని మండిపడ్డారు. విద్యార్థి చావుబతుకులతో కొట్టుమిట్టాడుతున్నా ఇప్పటి వరకు కళాశాల యాజమాన్యం, అధికారులు పరామర్శించకపోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కాలేదన్నారు. లాభార్జనే లక్ష్యంగా పనిచేస్తున్న ~~విద్యా సంస్థలపై అధికారులు తక్షణం~~ చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. విద్యార్థుల భద్రత, కాలేజీ నిర్వహణలో ఉన్న లోపాలపై తక్షణ విచారణ చేపట్టాలని, బాధ్యత వహించాల్సిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, కళాశాల గుర్తింపును రద్దు చేసి కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు బనాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్వీయూ ప్రెసిడెంట్ మన్నం ప్రేమ్ కుమార్, నగర అధ్యక్షుడు స్వరూప్, ఎన్ఎస్ఈయూఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, ఎన్ఎల్ఎస్ఏ అధ్యక్షుడు సుందర్ రాజు, బీడీవీఎస్ ప్రెసిడెంట్ కొండా యుగంధర్, ఎపివిఎస్ఎస్ సెక్రటరీ మునిస్వామి, ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షుడు విజయ్ ఉత్తరాది, అలాగే గోవర్ధన్ సునీల్, ధీరజ్, సతీష్ రెడ్డి, కుమార్, గౌతమ్, కార్తీక్, పునీత్, పవన్, దిలీప్, దీపక్, గణేష్, తరుణ్, అర్జున్ తో పాటు పెద్ద ఎత్తున విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# నేడు అన్నమయ్యకు సంగీత నీరాజనం

**తిరుపతి మేజర్ న్యూస్ :** అన్నమయ్య ప్రాజెక్టు కళామందిరంలో సింగపూర్ కళాకారులతో అన్నమయ్యకు నృత్య సంగీత నీరాజనం చేపడుతున్నట్లు అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ మేడసాని మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నమాచార్య సంకీర్తన లను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానముల అన్నమాచార్య ప్రాజెక్టు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో స్వరలయ ఆర్ట్స్ సింగపూర్ ఆధారిత ప్రముఖ సంగీత సంస్థకు చెందిన ప్రతిభావంతులైన కళాకారులు, ఆ సంస్థ నిర్వాహకులు, గురువులు అయిన గురు శేషకుమారి ఆధ్వర్యంలో ఎన్నో ప్రసిద్ధ అన్నమయ్య కీర్తనలను భక్తి ప్రపత్తులతో ఆలపించనున్నారని చెప్పారు. సింగపూర్ కళాకారులు ఈ కార్యక్రమాన్ని పూర్తిగా భక్తి భావంతో టీటీడీ నుండి ఎటువంటి పారితోషికం లేదా ఇతర ఆర్థిక ప్రయోజనాలు స్వీకరించకుండా స్వచ్ఛంద సేవగా అందించనున్నట్లు తెలియజేశారు. శుక్రవారం జరిగే అన్నమాచార్య సంగీత సేవ కార్యక్రమానికి నగర ప్రజలు శ్రీవారి భక్తులు విచ్చేసి జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## తిరుపతి రూరల్ మండలం ఎమ్మార్వోగా జనార్దన్ రాజు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం ఎమ్మార్వో గా జనార్దన్ రాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రూరల్ మండలం రెవిన్యూ సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్చాలతో సాదర స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ ఎమ్మార్వోగా విధులు నిర్వహించిన రామానుజులు నాయక్ కలెక్టరేట్‌కు బదిలీ పైన వెళ్లారు.

## అభివృద్ధి సంక్షేమం ఆపడం వైసిపి తరం కాదు

**- సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ తన నివాస గృహమునందు గురువారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం ఓర్వలేకనే వైసిపి నాయకులు పీపీలపై వారు రాద్ధాంతం చేస్తున్నారన్నారు. పీపీ విధానం అంటే వాళ్లకు తెలియదని, ప్రభుత్వ ప్రవేట్ భాగస్వామ్యంతో వైద్య కళాశాల నిర్మించి పేదలకు వైద్య విద్యను అందించడం లాంటిది అని అన్నారు. మా ప్రభుత్వంలో 15 కళాశాలలో తెచ్చామంటున్నారు అవి కేవలం మీ స్వలాభం కోసం తెచ్చుకున్నవే నని, కోటి సంతకాలు సేకరించామంటున్నారు విద్యావంతులు మేధావులు ఎవరైనా సంతకాలు పెట్టారా, మీ కార్యకర్తలు మాత్రం పెట్టినవే కదా అని, అమరావతి రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో ఇచ్చారని మీ ప్రభుత్వం ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో 33 సెంట్లు భూమిని కూడా రైతులు మిమ్మల్ని నమ్మి ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయుడు, సుబ్రహ్మణ్యం, నూర్ల షా, అఫ్రోజ్, వినోద్, జగదీష్, గంగాధర్, సిద్దన్న, ముజ్జు, నూర్, పర్వేజ్ ,ముబారక్, సుహేల్, షాదిక్ ,షాకీర్ ,అల్తాఫ్, సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- అంగన్వాడీలు డిజిటల్ దిశగా ఉచిత 5జీ ఫోన్ల పంపిణీ**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమం, వారి పనిలో డిజిటల్ సామ ర్థ్యాన్ని పెంపొందించే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసిందని మున్సి పల్ పార్టీ అధ్య క్షులు కాణిపాకం వెంకటేష్ అన్నారు. కుప్పం కడ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అంగ న్వాడీ మహిళకు ఉచిత 5జీ ఫోన్లను ఆయన పంపిణీ చేశా రు. ఆయన మాట్లాడుతూ 5జీ మొబైల్ ఫోన్ల పంపిణీ కేవలం ఒక సౌకర్యం మాత్రమే కాదని, ఇది అంగన్వాడీ వ్యవస్థలో సాంకేతిక విప్లవానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా ప్రజలకు అందించడానికి దోహదపడుతుంది అని ఆయన అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించిందని, వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ధ కాణిపాక వినాయక స్వామి ఆలయం డైరెక్టర్ వసంతమ్మ, కడ సభ్యురాలు సుగుణమ్మ, గుడుపల్లి మండల పార్టీ అధ్యక్షులు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రతి వ్యవసాయ రైతుకు యూరియా అందిస్తాం: ఏఓ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకి యూరియా అందిస్తామని, రబీ సీజన్లో వరి పంట పెట్టే రైతులకు దశలవారీగా యూరియా అందిస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని సింగల్ విండో కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో మండల వ్యవసాయ అధికారి మమత తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల్లో యూరియా పంపిణీలో అవకతవకలపై వస్తున్న వార్తల్లో అవాస్తవమని తెలిపారు. మండలంలో వరి పంట పెట్టే రైతులకు దశలవారీగా ప్రతి ఒక్క రైతుకి యూరియా అందిస్తామన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని సహాయ సహకారాలతో ప్రతి వ్యవసాయ రైతుకి యూరియా అందిస్తామని తెలిపారు. ఎలాంటి రాజకీయాలకి తావు లేకుండా ప్రతి రైతుకు యూరియా అందించడం మా బాధ్యత అని తెలియజేశారు. ఇప్పటివరకు మండలంలో 2255 బ్యాగుల ఏరియా పంపిణీ జరిగిందని తెలిపారు.

## తిరుమలలో యువకుడి ఆత్మహత్యాయత్నం

**- పదునైన చాకుతో తన చేతులు తానే కోసుకున్నాడు**



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని కార్యాలయం ముందు యువకుడు పదునైన చాకుతో వచ్చి తన చేతులు గాయపరచుకున్నాడు. అక్కడే ఉంటున్నా ఒక అమ్మా యిని ప్రేమించాడు. ఆ అమ్మాయి నాకు కావాలి అని అక్కడి ప్రజలను కత్తితో బెదిరిస్తూనే ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు, దేవస్థానం విజిలెన్స్ అధికారులు యువకుడి నుండి పదునైన చాకును తీసుకోవడానికి ప్రయత్నించారు. కానీ అధికారులు దగ్గరకు వస్తే, అతను తన మెడను కోసుకుంటానని బెదిరించాడు. ఆ యువకుడు అరగంటకు పైగా అధికారులను బెదిరించాడు. చాలా కష్టం మధ్య, విజిలెన్స్, పోలీసులు యువకుడిని పట్టుకుని, కత్తిని లాక్కుని అశ్విని ఆసుపత్రికి తీసుకెళ్లారు. తర్వాత, విచారణలో, అతను తన పేరు శ్రీనివాస్ అని, తాను చాలా సంవత్సరాలుగా తిరుమలలో నివసిస్తున్నానని, చిన్న వ్యాపారం చేస్తున్నానని చెప్పాడు. అతనికి చికిత్స తర్వాత పూర్తి దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు. విభాగం స్పందించి అతనిని మెరుగైన వైద్యంకు అశ్విని ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- జిల్లా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ పిలుపు**

**- దివ్యంగు పిల్లలకు పుస్తకాలు అందజేత**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రత్యేక అవసరాలు గల పిల్లలపై శ్రద్ధ చూపి వారి ఎదుగుదలకు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ పిలుపునిచ్చారు. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసునిసా బేగం ఆధ్వర్యంలో బైరాగి పట్టిడలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వం అందిస్తున్న అన్ని మినహాయింపు సౌకర్యాలను అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగులు వినియో గించుకోవాలని కోరారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన జిల్లా సహిత విద్య సమన్వయకర్త డి.చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ భవితా కేంద్రంలో వారంలో రెండు రోజులు ఫిజియోథెరపీ క్యాంపులను నిర్వహిస్తున్నామని, అవసం మైన ప్రత్యేక అవసరాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిత కేంద్రాలకు క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలకు పంపించి వారి అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. తహసు నిసా బేగం మాట్లాడుతూ ప్రతిభావంతులైన పిల్లలలో ప్రతిభ దాగి ఉం టుందని, దాగి ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి వారిని ప్రోత్స హించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వి ఎం ఎస్ రోహిత్ పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, స్టీల్ బాక్సులు అతిథులచే అందజేశారు. అలాగే భవిత కేంద్రంలో 200 మంది పిల్లలకు భోజనం వసతి కల్పించి విద్యార్థులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆ ట్రస్టు వ్యవస్థాపకురాలును అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఎం సురేష్, ఏఎంఓ చంద్రశేఖర్ నాయుడు, ఏపీఓ సుధాకర్ నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరంధామనాయుడు, హేమాద్రి, భవాని, జ్ఞానమ్మ, జేష్ప, రహమతుల్లా, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ సిటీ ఫేజ్ -2 కు భూసేకరణ పనులు వేగవంతం చేయండి : జిల్లా కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ సిటీ ఫేజ్ -2 కు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు శ్రీ సిటీ ఫేజ్ - 2 కి సంబంధించి వెబ్ ల్యాండ్, ఎల్ జి ఫేజ్-1,2 పెండింగ్ భూసేకరణ పనులు, కోర్టు కేసులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ ఫేజ్ -2, ఎల్ జి ఫేజ్ -1,2కు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, సత్యవేడు వరదయ్యపాలెం తహసీల్దార్లు,ఆర్ఐ లు, విఆర్ఓ లు, కలెక్టరేట్ భూసేకరణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపంజాణి ఎస్ఐగా మారెప్ప

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండల పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా మారెప్ప బాధ్యతలు చేపట్టారు. ప్రొబేషనరీ శిక్షణ ముగిసిన అనంతరం జిల్లా ఎస్పీ పెద్దపంజాణి ఎస్ఐగా మారెప్పను నియమించారు. ఈసందర్భంగా ఎస్ఐ మారెప్ప మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ యూనియన్ నాయకులు



చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్తూరు ఎన్టీఆర్ బస్టాండు మార్కెట్లోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మార్కెట్ యూనియన్ సభ్యులు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మధ్యాహ్నం యూనియన్ అధ్యక్షులు కోదండ బాబు, ప్రధాన కార్యదర్శి ఓ.ఎస్.హరి, సభ్యులు ఎమ్మెల్యేని కలిసి గజమాలతో సత్కరించారు. మార్కెట్లో వ్యాపారస్తుల సమస్యలను ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెదేపా టీఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు జగ్గా, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పరీక్షలకు అనూహ్య స్పందన

**- డాక్టర్ అనిల్ కుమార్ నాయక్**



**యాదమరి, మేజర్‌న్యూస్ :** యాదమరి ప్రాథమిక ఆరోగ్య విశేషకేంద్రంలో సిఎంసి వారి సౌజన్యంతో నిర్వహించిన సర్వేకల్ క్యాన్సర్ పరీక్షలకు విశేష స్పందన లభించింది. గురువారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఎంసి వేలూరు గైని ఆంకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అనన్య వారి బృందంతో 30 సంవత్సరాలు పైబడి 60 సంవత్సరాల లోపు వయసుగల మహిళలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సుమారు వందమంది మహిళలు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మహిళ లు అత్యధికంగా క్యాన్సర్ బారిన పడి మృతి చెందుతున్నారని ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే అలాంటి మరణాలు జరగకుండా నిరోధించే అవకాశం ఉందనే ఉద్దేశంతోనే ఈ పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఎంసి గైనిక్ అంకాలజీ ఏవో జమాల్ ఇబ్బంది ఏంజెల్ అందు పబ్లిక్ హెల్త్ నర్స్ నిర్మలమ్మ సూపర్వైజర్లు. లక్ష్మీపతి. సెల్వరాణి. కేంద్ర నాథ్ రెడ్డి. ఎం ఎల్ హెచ్ పి లు. మహిళా ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ 4 వ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ విడు దల చేసిన నాల్గోవ సెమిస్టర్ ఫలితాల్లో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. బీకాం నందు ఎం. నమిత 10 పాయింట్లు గాను 9.32, ఎండి. అజీజునిస - 9.28, బిసిఏ నందు ఎం. ధరణి – 9.18, ఆర్ పూజ 8.72 , బీబీఏ నందు సి హేమలత – 9.07, ఆర్. దేవర్శిని – 8.95, బిఎస్సి నందు సి.గీతిక- 8.81 , ఆర్ .పావని 8.64 , బీఎస్సీ నందు ఎన్. సంతోష్ – 8.26, జే. భరత్ 8.11 పాయింట్ల మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించాలని తెలిపారు. అదేవిధంగా కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ నందు ఇద్దరు విద్యార్థులు 10కి 10 పాయింట్స్ సాధించారని తెలిపారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ సాగర్ రాజు, ప్రిన్సిపాల్ సుధారాణి లు అభినందించారు.

## జూడో పోటీలకు ఎస్వీజేసి విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాజస్థాన్ వేదికగా ఈ నెల 19వ తేదీ నుంచి 28వరకు జరగనున్న జాతీయ బ్లైండ్ జూడో ఛాంపియన్ పోటీలకు ఎస్వీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం కళాశాల ప్రిన్సిపల్ సి ప్రకాష్ బాబు జాతీయ పోటీలకు ఎంపికైన పి.యశ్వంత్ రెడ్డి, బీ అంజి, వీ నవీన్, ఏ జీవన్ బాబు, ఎమ్ అంజిలను ప్రత్యేకంగా అభినందించారు. ఆత్మ విశ్వాసం, పట్టుదల, కృషికి కళాశాల విద్యార్థుల ప్రతిభ నిదర్శనమని కొనియాడారు.జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి జిల్లాకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## టెట్ పరీక్షకు 95శాతం మంది హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా పరిధిలో రెండవ రోజు జరిగిన టెట్ పరీక్షకు 95 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు డీఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఉదయం సెషన్లో 7 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 333 మంది హాజరు కావాల్సి ఉండగా 302 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం జిల్లాలోని ఐదు పరీక్షా కేంద్రాలల్లో జరిగిన రెండవ సెషన్ పరీక్షలకు 470 మంది హాజరు కావాల్సి ఉండగా 420 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలియజేశారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు పరీక్ష కేంద్రాలల్లో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

## డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :**ఎస్వీయూ పరిధిలో డిగ్రీ నాల్గవ సెమిస్టర్ ఫలితాలను గురువారం విడుదల చేసినట్లు వర్సిటీ పరీక్షల డీన్ ప్రొఫెసర్ సురేంద్ర బాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఫలితాల కోసం వర్సిటీ అధికారిక వెబ్సైట్ ను సంప్రదించాలని సూచించారు.

## కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో కొత్త లకేజీ కేంద్రం ప్రారంభం



**తిరుపతి, మేజర్ న్యూస్ :** సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా అలిపిరి టోల్గేట్ వద్ద కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం రెండు లకేజీ తనిఖీ వ్యవస్థను ప్రారంభించారు. లకేజీ తనకి వ్యవస్థను కెనరా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రాజు, చీఫ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి మురళీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. లకు వచ్చే భక్తుల లగేజీని భద్రంగా చేర్చడమే లక్ష్యంగా తమ సేవాభావంగా భావిస్తామని కెనరా బ్యాంక్ ఎండి పేర్కొన్నారు. భద్రత మౌలిక సదుపాయాలు పెంచడంలో తమ సహకారాన్ని కెనరా బ్యాంకు వారు అందించడం పట్ల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ జనరల్ మేనేజర్ రవీంద్ర కుమార్ అగర్వాల్, రీజనల్ హెడ్ రామమోహన్, డివిజనల్ మేనేజర్ సువర్ణ కృష్ణ, కెనరా బ్యాంకు తిరుమల బ్రాంచ్ మేనేజర్ జయసింహ, విజిలెన్స్ డిఎస్పి గిరిధర్, సీఐ రామకృష్ణ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులకు టీడీపీ నేతల పెళ్లిరోజు శుభాకాంక్షలు

**తడ మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,అమృత సరళ దంపతులకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం సాయంత్రం సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నివాసంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అమృత సరళ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మైలారి రాజశేఖర్, సంచి కృష్ణయ్య పలువురు నాయకులు నెలవల సుబ్రహ్మణ్యం దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.



## 13న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి



**పలమనేరు మేజర్ న్యూస్:** ఈనెల 13వ తేదీన జరుగు నేషనల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని పలమనేరు సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆది నారాయణ, పలమనేరు బార్ అసోసియేషన్ సభ్యులను, పోలీస్ అధికారులకు రాజీమార్గంలో కేసులను రాజీ చేయాలన్నారు. కోర్టులో పెండింగ్లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను బ్యాంకుకేసులను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి లిఖిత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కర్ సీనియర్ న్యాయవాదులు పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుచానూరు పద్మావతి ఘాట్ అభివృద్ధి పనులను పరిశీలన

**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుచానూరులో పద్మావతి ఘాట్‌ను మరింత విస్తృతంగా, అందంగా అభివృద్ధి చేసేందుకు తీసుకునే చర్యలను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గురువారం అధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలిస్తూ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి ఘాట్ అభివృద్ధికి సంబంధించిన ముఖ్య అంశాలను పరిశీలించారు: సుమారు 200 మీటర్ల విస్తీర్ణంలో ఘాట్ అభివృద్ధి, 10,000 నుండి 20,000 మందికి సిటింగ్ సామర్థ్యం కలిగిన విశాల ప్రదేశం ఏర్పాటు. ప్రతిరోజూ గంగా హారతి సమయంలో ఆధ్యాత్మిక లేజర్ ప్రదర్శన నిర్వహించే ప్రతిపాదన. భక్తుల కోసం సౌకర్యాలు, భద్రత మరియు ప్రవేశ మార్గాలపై విస్తృత చర్చ. అధికారుల నుండి వివరాలు తెలుసుకున్న దివాకర్‌రెడ్డి ఈ ప్రాజెక్టును త్వరితగతిన అమలు చేసేందుకు అవసరమైన దశలను వేగవంతం చేయాలని సూచించారు.



## నవోదయ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్ కు విశేష స్పందన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తంగా త్వరలో నిర్వహించనున్న నవోదయ 2028 పరీక్షకు సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మోడల్ పరీక్షను స్థానిక విశ్వం స్కూల్లో గురువారం నిర్వహించారు. విశ్వం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నిర్వహించిన నవోదయ 2028 మోడల్ ఎంట్రన్స్ టెస్ట్ కు విశేష స్పందన లభించింది. నవోదయ ప్రవేశ పరీక్ష నమూనాలోనే రూపొందించిన ఈ పరీక్షకు మొత్తం 347 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థి ముందుండాలంటే చిన్న వయసులోనే కాంపిటీటివ్ పరీక్షలకు సిద్ధం కావాలి, చిన్న వయసులోనే శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడం వల్లే జాతీయస్థాయి పరీక్షల్లో విజయాలు సాధ్యమవుతాయన్నారు. విశ్వం విద్యార్థులు నవోదయ 2025 ప్రవేశ పరీక్షలో సాధించిన 69 సీట్లు రాష్ట్రవ్యాప్తంగా ఏ సంస్థకీ లేని అసాధారణ రికార్డు. ఇది విశ్వం విద్యా నాణ్యతకు నిదర్శనం అని అన్నారు. ప్రవేశ పరీక్ష గురించి మరిన్ని వివరాలకు 8688888802, 9399976999 నంబర్లను, వరదరాజ నగర్ లోని విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రంను సంప్రదించగలరు అని తెలిపారు.



## ఆలయాల్లో ఎమ్మెల్యే గురజాల పూజలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గురువారం నగరంలో పలు ఆలయాల్లో జరిగిన పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గిరింపేటలోని శ్రీ దక్షిణామూర్తి స్వామివారిని ఉదయం దర్శించుకున్నారు. శ్రీ దక్షిణామూర్తి ఆలయ 21వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రముఖ ప్రవచన కర్త శ్రీ రాధా మనోహర్ దాస్‌ని స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కొంగారెడ్డిపల్లిలోని శ్రీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎ.ఎస్.మనోహర్, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు కాజూరు బాలాజీ, లోకేష్ రెడ్డి, ఓ.రాందాస్, రాజేశ్వరి, లీలావతి, రాణి, మాజీ కార్పొరేటర్లు, తెదేపా నగర, అనుబంధ కమిటీల సభ్యులు, డివిజన్ ఇన్చార్జులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## బీసీ సమితి రాష్ట్ర అధ్యక్షుడుగా జయచంద్రగౌడ్

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడుగా తిరుపతికి చెందిన బి.జయచంద్ర గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు విజయవాడలో జరిగిన సమా వేశంలో ఆయన జస్టిస్ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ నారగోని చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హక్కుల సాధన కోసం శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని జయచంద్రగౌడ్ తెలిపారు. సంఘ బలోపేతంతో పాటు బీసీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ సంఘర్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ అభివృద్ధికి కృషి

**– జనసేన పార్టీ నేత పసుపులేటి నవీన్ కుమార్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రాముని శ్రీకాళహస్తి జనసేన నాయకులు పసుపులేటి నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, పార్టీలో చేరికలు, క్రియాశీలక సభ్యత్వం నమోదు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రస్తుత పార్టీ పరిస్థితిని నవీన్ కుమార్ వివరిచేయగా, పార్టీ బలోపేతానికి అవసరమైన వ్యూహాలపై రాము సూచనలు అందించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ త్వరలో శ్రీకాళహస్తికి చీఫ్ టీమ్ రానున్నదని, స్థానిక సమస్యలు, లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు సంబంధించిన గ్రౌండ్ లెవెల్ రిపోర్ట్ సిద్ధం చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

## ఇన్ ప్రిన్సిపల్ లేఔట్ నందు అభ్యంతరాలుంటే తెలపండి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని 1/1, 47/2 వార్డు సచివాలయ పరిధిలోని తిమ్మినాయుడు పాలెం లెక్కదాఖలలో ఏర్పాటు చేసిన ఇన్ ప్రిన్సిపల్ లేఔట్ ( ఐపీఎల్ పి)లో ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తెలిపాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ ప్రకటన మేరకు తేదీలు. ఈ నెల 4 నుంచి 11వ తేదీ వరకు తిరుపతి నగర పాలక సంస్థ నందు 1/1 వార్డు 47/2 వార్డు సచివాలయాల పరిధిలో వరుసగా తిమ్మినాయుడు పాలెం రెవెన్యూ గ్రామ లెక్క దాఖల్లో 0.90 సెంట్లు అక్కరాంపల్లి రెవెన్యూ గ్రామ లెక్క దాఖలలో ఎకరా 4.74 సెంట్లు గల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్-2025 ద్వారా ఐ పి ఎల్ పి (ఇన్ ప్రిన్సిపల్ లేఅవుట్ పాటర్న్) నెం ఐపీఎల్ పి2020/తుడా/తిరుపతి/001013, ఐపిఎల్ పి2020/తుడా/%ణ%/001016లను తయారుచేసి నగరపాలక సంస్థ కార్యాలయం, 1/1 వార్డు 47/2 వార్డు సచివాలయాల నోటీసు బోర్డుల నందు ప్రజలకు పరిశీలన నిమిత్తం అందుబాటులో ఉంచారు. అందులో ఎటువంటి సలహాలు, సూచనలు అభ్యంతరాలు ఉన్న ఎడల నగరపాలక సంస్థ కార్యాలయానికి నేటి నుండి 15 రోజులలోపు వ్రాతపూర్వకంగా తెలిపాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## టీటీడీ ఉద్యోగి ఇంటిలో భారీ చోరీ

**-320 గ్రాముల బంగారం, 10 లక్షల నగదు అపహరణ**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు అమ్మవారి గుడిలో దఫేదర్‌గా పని చేస్తున్న తిరుపతి రూరల్ పెరుమాలపల్లి పంచాయతీలోని ఎస్వీనగర్‌లో నివాస ముండు వి .మురళి మోహన్ ఇంటిలో బుధవారం రాత్రి చేతివాటం ప్రదర్శించారు. దొంగలు, బుధ వారం మధ్యాహ్నం విధులకు వెళ్లిన మురళీమోహన్ అతని భార్య కూతురు వివాహ ఏర్పాట్లపై బెంగళూరుకు వెళ్ళారు, తిరిగి గురువారం ఉదయం ఇంటికి చేరుకొన్న కుమార్తె గాయత్రి ఇంటి తలుపులు తెరచి ఉండడానికి గమనించి తండ్రికి సమాచారం ఇవ్వడంతో ఇంటికి చేరుకుని పరిశీలించి దొంగతనం జరిగినట్లు గుర్తించి అతను పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి పోలీసులు క్లూస్ టీం ఫింగర్ ప్రింట్ అధికారుల చేరుకొని ఆధారాలు సేకరించారు. బాధితుడు మురళీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన తిరుపతి రూరల్ పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారిస్తున్నట్లు రూరల్ సీఐ చిన్న గోవిందు వెల్లడించారు.

## 5 జీ ఫోన్లతో అంగన్‌వాడీ సేవలు విస్తృతం

**– ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అంగన్‌వాడీ సేవలను మరింత పారదర్శకంగా విస్తృతం చేసేందుకు 5జీ మొబైల్స్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వేగంగా సేవలు అందించేందుకు ఈ మొబైల్స్ దోహదపడతాయని ఆయన చెప్పారు.అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కో ఆర్డినేటర్లకు 5జీ మొబైల్స్ అందించే కార్యక్రమాన్ని కుప్పం కడ కార్యాలయంలో గురువారం లాంఛనంగా ప్రారంభించారు. కుప్పం నియోజకవర్గంలోని అంగన్వాడీలకు 430 మొబైల్ ఫోన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐ ఐ సి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, కడ అడ్వైజర్ రాజకుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, ఏరియా ఆసుపత్రి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ , గుడిపల్లి మండలం పార్టీ అధ్యక్షులు సుబ్బు నియోజకవర్గం యువత అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎరువులు వినియోగం సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం పుంగనూరు డివిజన్ పరిధిలోని పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, రొంపిచర్ల, పులిచర్ల, పెద్దపంజాణి , గంగవరం మండల వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి,ఎరువుల డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ అధ్యక్షతన రబీ-2025-26 సీజన్ లో ఎరువుల వినియోగం, రైతులు పండించిన పంటలను ఈ పంటలో నమోదు చేయడం, సేంద్రియ వ్యవసాయం గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రాధ, మోహన్ కుమార్, సుధాకర్, జ్యోతమ్మ, శ్రావణి, లీలాకుమారి, హేమలత పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఆలయ కార్య నిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ క్రింది అంశాలకు ఆమోదం తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు 2026 సంవత్సరం సందర్భంగా అనుబంధ ఆలయంలో తాత్కాలిక విద్యుత్ దీపాలంకరణ చేయుటకు అంచనాలు రూ.7,50,000 ఆమోదించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు 2026 సంవత్సరం సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్ల వాహనములు బండ్లు రథములు మరమ్మత్తు లు చేయుటకు అంచనాలు రూ.7,20,00/- ఆమోదించారు. శ్రీ స్వామి అమ్మవార్ల రథములు షెడ్డు రథోత్సవం సందర్భంగా తొలగించి మరల నిర్మించుటకు రూ.1,60,000 ఆమోదించారు. నారద పుష్కరిణి కోనేరు నందు స్వామిని అమ్మవార్ల తెప్పోత్సవం నిర్వహించుటకు గాను .6,65,000 ఆమోదించారు. వాహనములను నిలుపుదల చేయుటకు స్వర్ణముఖి నది ఏపీ సీడ్స్ మొదలగు ప్రాంతములను శుభ్రపరచుటకు యంత్రము లను అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేయుట, సన్నిధి వీధిలో రోడ్డు మరమ్మత్తులు కృష్ణారెడ్డి మండపం ముందు భాగమున అలంకరణ పందిరి వేయుటకు గాను అంచనాలు రూ.11,00,000ఆమోదించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు వేదిక కోసం జీ ఐ స్వీట్ షెడ్డు ఏర్పాటు ఇతర ప్రదేశంలో జిఐ షీట్ షెడ్డు ఏర్పాటు చేయుటకు రూ.27,00,000 ఆమోదించారు.

తాత్కాలిక సౌండ్ సిస్టం శివకాంక్షరి జనరేటర్స్ ఏర్పాటు కొరకు రూ.19,50,000 ఆమోదం తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 2026 సందర్భంగా సీసీ కంట్రోల్ రూమ్ రెగ్యులర్ మెయింటెనెన్స్ , కంట్రోల్ రూమ్ లో సీసీ కెమెరా నెట్వర్కింగ్ పరికరాలు కొనుగోలు చేయుటకు రూ.4,5,000 ఆమోదించారు. మహాశివ



రాత్రి బ్రహ్మోత్సవాలు 2026 సందర్భంగా రెగ్యులర్ మెయింటెనెన్స్ కొరకు సీసీ కెమెరాలు కొనుగోలు కొరకు రూ.4,5,000 ఆమోదించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు 2026 సందర్భంగా ప్రధాన ఆలయం మరియు పరిసర ప్రాంతాలలో తాత్కాలిక విద్యుత్ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేయుట రూ.39,00,000 ఆమోదించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 2026 సందర్భంగా వాకిటాకీలను తాత్కాలికముగా అద్దె చెల్లింపు పద్ధతిపై ఏర్పాటు చేసుకొనుటకు రూ.1,50,000 ఆమోదించారు. మహాశివరాత్రి మహోత్సవాలు 2026 సందర్భంగా ఎల్ఈడి, టీవీఎస్, ఎల్ఈడి వీడియో వాల్, డ్రోన్ కెమెరాలు ఏర్పాటు కొరకు రూ.4,75,000 ఆమోదించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 2026 సందర్భంగా టెంపరరీ టాయిలెట్స్ ఏర్పాటు చేయుటకు రూ.9,50,000 ఆమోదించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు 2026 సందర్భంగా బ్యానర్లు హోర్డింగ్స్ ఏర్పాటు చేయుట కొరకు రూ.10,00,000 ఆమోదించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 2026 దృష్ట్యా కార్మికులకు యంత్రాలు సామాగ్రిని అందజేయుట కొరకు రూ.15,75,000 ఆమోదించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పుంస్కరించుకొని ఫిబ్రవరి 15న మహాశివరాత్రి పర్వదినం రోజున ఆలయంలో ప్రత్యేక పూలు, పండ్లతో అలంకరణ చేయుటకు ఈ స్టేటస్ పిలుచుటకు ఆమోదం తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో 10 నుండి 23 వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని 14 రోజులు ప్రత్యేక పూల అలంకరణ కొరకు ఈ-టెండర్స్ పిలుచు ట కొరకు ఆమోదించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నందు 10నుండి 23 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకొని సిబ్బందికి యూనిఫారం (ఏకరూప దుస్తులు) ఇచ్చుటకై ఈ-టెండర్స్ పిలుచుటకు ఆమోదించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో 14 రోజులు నిత్యోత్సవములు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించు సందర్భముగా ఫోటో, వీడియో కవరేజ్ చేయుట కొరకు ఈ-టెండర్స్ పిలుచుటకు ఆమోదం తెలిపారు. తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అన్నకు అనుబంధం ఆలయాలైన 9 శివాలయంలో తేది.15న మహాశివరాత్రి రోజున బెంగళూరు పూలు, లోకల్ పూలతో అలంకార చేయుట కొరకు టెండర్ పిలుచుటకు ఆమోదించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నందు అదనపు పారిశుద్ధ పరివారాలను ఏర్పాటు చేసుకొనుటకు ఆమోదించుట. విఐపిలకు, పోలీసు సిబ్బందికి ఇతర ప్రభుత్వ శాఖల నుండి డిప్యూటేషన్ చేసిన అధికారులకు కళాకారులకు దేవస్థానం సిబ్బందికి (14రోజులు) ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనము, రాత్రి భోజనములు వంటపాత్రలతో కలుపుకొని వండి, వడ్డించుటకు గిరిప్రదక్షిణ సందర్భముగా అంజూరు మండపం వద్ద, అభినందన సభలతో కలుపుకొని భోజనములు ఏర్పాటు చేయుటకు టెండర్లు పిలుచుటకు ఆమోదించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వాహనములు ఉంచుట కొరకు లోబాయి ఏర్పాటు చేసిన షెడ్డు నందు చేయవలసిన ఇతర పనులు చేయుటకు గాను అంచనాలు రూ.28,00,000 ఆమోదించుట. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానమునకు అనుబంధమైన లోబావి నందుగల గోశాల నుండి దేవస్థానం అతిథి గృహమైన గంగా సదన్ అతిథి గృహము రోడ్డును కలుపుతూ సిమెంట్ కాంక్రీట్ రోడ్డు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నకు సంబంధించిన లో భావి నందు అతిథి గృహములకు వెళ్ళు మార్గమును సేవా వివరములు తెలుపు విధంగా శాశ్వతంగా ఉండు విధంగా హోల్డింగ్స్ ఏర్పాటు చేయుటకు గోశాల. టూరిస్ట్ బస్టాండ్ నందు చేయవలసిన పనులకు అంచనాలు రూ.14,60,000 ఆమోదించారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఆలయంలో ఉన్న వివిధ టికెట్ కౌంటర్లు ఒకే చోట ఏర్పాటు చేయుచున్నందున భక్తులు సౌకర్యార్థమై ప్రస్తుతం ఉన్న వెయిటింగ్ హాల్‌కు, టికెట్ కౌంటర్ షెడ్డుకు మధ్య స్థలంలో లగేజీ కౌంటర్లు చెప్పులు కౌంటర్లు ఏర్పాటు చేయుటకు గాను తయారుచేసిన అంచనాలు రూ.38,00,000 ఆమోదించారు. మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా సన్నిధి వీధిలో రామసేతు వంతెనకు ప్రక్కన గల హోటల్ జయంను కొంత భాగం స్వాధీనం చేసుకొని ప్రభుత్వం ఉత్తర్వు మేరకు కాంపొండేషన్ చెల్లించుటకు ఆమో దించుట. ప్రసాదం తయారీ విభాగం కోసం స్టైలిష్ స్టీల్ లడ్డు ట్రేలు వారిచే కొనుగోలు చేయుటకు ఆమోదించారు. దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు ఉచితంగా కుంకుమ విభూతి చిన్నపాటి కవర్లలో అందించుటకు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు 2026 సంవత్సరం సందర్భంగా కళా వేదికపై పిఓపి ఫైబర్‌తో బొమ్మలు ఏర్పాటు చేయుటకు ఆమోదించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ధర్మకర్తల మండలి సమావేశంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ధర్మకర్తల మండల సభ్యులు, ఆలయ కార్యనిర్వాహణా ధికారి టి.బాపిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీధర్ రెడ్డి, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఇంజనీరింగ్ సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# 14న బాలుర క్రికెట్ జట్టు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో14న అండర్ 12 బాలురు క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సిడిసిఏ కార్యదర్శి మందపాటి సతీష్ యాదవ్ తెలిపారు. ఎంపిక పోటీలు ఉమ్మడి చిత్తూరు జిల్లాలలోని పీలేరు, తిరుపతి, చిత్తూరు 3 జోన్లలకు నిర్వహిస్తామన్నారు. ఎంపికకు హాజరయ్యే అభ్యర్థులు మదనపల్లి డివిజన్ పీలేరు పిఐఓసి క్రికెట్ నెట్స్ నందు, తిరుపతి డివిజన్ మంగళం రోడ్డులోని కజారియా టైల్స్ ఎదురుగా ఉన్న సీవీ క్రికెట్ అకాడమీలో, చిత్తూర్ డివిజన్ వారికి పోలీస్ గ్రౌండ్ లో సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపిక పోటీలకు హాజరయ్యు అభ్యర్థులు 2016 లోపు పుట్టిన వారు



అర్హులన్నారు. ఆసక్తి కలిగిన క్రికెట్ క్రీడాకారులు వారి వారి డివిజన్ పరిధిలో వారికి కేటాయించిన స్థలానికి ఉదయం 9 గంటలకు హాజరుకావాలని కోరారు. ఈ సెలక్షన్స్ లో పాల్గొనే క్రికెట్ క్రీడాకారులు తెల్లని దుస్తులు, తమ సొంత క్రీడా సామాగ్రితో పాటు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం వెంట తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8886185559, 9000214966 నంబర్లను సంప్రదించాలన్నారు.

# తిరుమలలో ప్రయోగాత్మకంగా రిసైకిల్ మిషన్ల ఏర్పాటుపై అదనపు ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా రిసైకిల్ మిషన్ల ఏర్పాటుపై గురువారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ నెలలో ప్రయోగాత్మకంగా తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-5లో



ఏర్పాటు చేసిన రెక్లెయిమ్ డిపాజిట్ రీఫండ్ మిషన్లకు విశేష స్పందన రావడంతో తిరుమలలో ఈ మిషన్లను మరి కొన్నింటిని పరిశీలనాత్మకంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తిరుమలలో టెట్రాపాక్, టిన్ లలో పానీయాలను స్వీకరించిన అనంతరం భక్తులు ఎక్కడంటే అక్కడ పడేయకుండా ఈ డిపాజిట్ రీఫండ్ మెషిన్లలో వేస్తే తిరుమలలో పరిశుభ్రత మరింత మెరుగు పడేందుకు దోహదపడుతుందన్నారు. ఈ విషయంపై తిరుమలలోని వ్యాపారులు, టెట్రా ప్యాక్




డీలర్లు కూడా తోటి వారిలో అవగాహన కల్పించాలని కోరారు. స్వచ్ఛ తిరుమలలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడంలో భాగంగా ఒక ఉద్యమంలా రెక్లైమ్ రీసైకిల్ మెషిన్లపై భక్తులకు విస్తృతంగా అవగాహన కల్పించి తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాల్లో మరిన్ని మెషిన్ల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు ఈవో ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ ఫణి కుమార్ నాయుడు, డిప్యూటీ ఈవోలు సోమన్నారాయణ, వేంకటేశ్వర్లు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మధు సూదన్, డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, రెక్లైమ్ రీసైకిల్ సంస్థ ప్రతినిధులు కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116






## పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని ఎందుకు అరెస్ట్ చేయ్యలేదు?

**- ఎఫ్ ఐ ఆర్ కట్టి 48 గంటలైనా వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు**

**- అరెస్ట్ చేయకుండా అడ్డుకుంటున్న వారు ఎవ్వరూ...**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పై తిరుపతిలో కొంతమంది వైయస్సార్ సిపి నాయకులు, వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా శాంతి ప్రజా శాంతిని ఉల్లంఘించడానికి ప్రేరేపించడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియాలో కొన్ని అవమానకరమైన సందేశాలను పోస్ట్ చేశారు. ఇది రెండు గ్రూపుల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంది. రాజకీయ దురుద్దేశం కారణంగా, అనుచితమైన మాటలు మాట్లాడుతున్న వారిపై జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గం నాయకులు కిరణ్ రాయల్ 9- 12- 2025 న అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టడం జరిగింది , దీనిపై స్పందించిన పోలీసులు ఎఫ్ఐఆర్ ను కూడా కట్టారు ,కానీ రెండు రోజులు గడిచిన వారిపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మండి డుపడుతున్నారు.

## కుప్పం 11వ క్లస్టర్‌లో రక్త పరీక్షా శిబిరం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సహకారంతో భవిత స్వచ్ఛంద ఆరోగ్య సంస్థ నిర్వహిస్తున్న రక్త పరీక్షా శిబిరాలు కొనసాగుతున్నాయి. గురువారం కుప్పం పట్టణం 11వ క్లస్టర్‌కు చెందిన దలవాయి కొత్తపల్లి, ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాల్లో రక్త నమూనాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సురేష్ బాబు పర్యవేక్షించారు. ఈ శిబిరాన్ని 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ప్రారంభించారు. బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నబి, డీకేపల్లి యూనిట్ ఇన్‌చార్జ్ మణి, సుభాన్ బాబు, కో ఇన్‌చార్జ్ వేలు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఇర్ఫాన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, స్థానిక టిడిపి అధ్యక్షుడు సాయి, డీకేపల్లి మాజీ ఉపసర్పంచ్ టి.కె. సోమశేఖర్, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రవి, నాయకుడు ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు. సచివాలయ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో శిబిరం విజయవంతంగా నిర్వహించారు.



## ఘనంగా డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలు

**పలమనేరు మేజర్ న్యూస్:** అన్నదాన ధర్మకర్త ...బాస్ సలహా సంఘం సభ్యులు.. డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ గారి 56వ జన్మదిన వేడుకలు స్థానిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద బాస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆకుల గజేంద్ర శ్రీకృష్ణదేవరాయుల విగ్రహానికి పూలహారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాస్ గౌరవాధ్యక్షులు ఎం సుధాకర్, అధ్యక్షులు వి. ఏం రూపేష్, ఉపాధ్యక్షులు జిల్లేడు అరుణ్ కుమార్, కార్యదర్శి దైవప్రసాద్, సహాయ కార్యదర్శి కోటీశ్వరులు, యువత అధ్యక్షులు శ్రీధర్, మల్లికార్జున ,జనార్ధన, సుబ్రహ్మణ్యం, కోటేశ్వర్లు, నరసింహులు, లక్ష్మీపతి, సుబ్బు, వెంకటేశ్వర్లు, జనార్ధన్, శ్యామ్, రాష్ట్ర కాపునాడు నాయకులు ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొని ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.



## దాతల సహకారం మరువలేనిది : విప్ థామస్

పెనుమూరు మేజర్ న్యూస్: పేద ప్రజల సంక్షేమం కోసం సేవ దృక్పథంతో ముందుకు దాత శ్రీలక్ష్మి గ్రూప్ ఆఫ్ అధినేత ప్రసాద్ సహకారం అభినందనీయమని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే థామస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పెనుమూరులో సామాజిక ఆరోగ్య కేంద్రానికి సుమారు లక్ష రూపాయలు విలువగలగా సామాగ్రిని ఆరోగ్య కేంద్రానికి అందించిన దాత ప్రసాద్ సేవలు మరువలేవని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గ్రూప్ ఆఫ్ అధినేత ప్రసాద్ మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ అన్నగారు నా వంతు పేద ప్రజలకు ఒక సహాయం చేయాలని అడిగిన వెంటనే తాను సహాయం అందించేందుకు ముందుకొచ్చానన్నారు. ఇలా ఆరోగ్య కేంద్రంలో పేద ప్రజలకు ఉపయోగపడే రకంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒక ఏసీ పరికరాన్ని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అవసరాలు నిమిత్తం 50 కుర్చీలను కూడా అందించడం జరిగింది అన్నారు. ఈ మొత్తం సామాగ్రి లక్ష రూపాయలు విలువ కలిగిందని ఆయన తెలిపారు. ప్రజా సేవలో తనకు భాగ్యం కల్పించిన నియోజకవర్గ ఎమ్మెల్యే థామస్



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి శ్రీధర్ బాబు, వైద్య బృందం మండల కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో పనిచేసి రైతులు అభివృద్ధికి కృషి

**– తెలుగుదేశం పార్టీ నేత, శ్రీకాళహస్తి ఏఎంసీ చైర్మన్ రంగినెని చెంచయ్య నాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ కృతజ్ఞతా భావంతో స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగానే సత్యప్రసాద్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం నావ్యక్తిగతం కాదు మన శ్రీకాళహస్తి



నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అంకితభావం, కష్టం, నిబద్ధత కలగలిపిన ఫలితం అని చెంచయ్య నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి పరిపాలనలో తెలుగుదేశం పార్టీలో ఇదే బాధ్యతలు నిర్వహించాను. తెలుగుదేశం పార్టీలో మొదటి నుండి క్రమశిక్షణ, అదే పట్టుదలతో పనిచేస్తాను. ఆయన స్పష్టం చేస్తూ పని చేసుకునే వాడికి చిన్న పదవీ, పెద్ద పదవీ అనే తేడా లేదు. నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితులలో వమ్ము చేయను శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటాను అని తెలిపారు.

## రైతులకే యూరియా సరఫరా చేశారు: మేకల తిరుమలరెడ్డి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు పంట సాగు చేసే రైతులకే యూరియా సరఫరా చేశారని



మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి ఎంఎస్ ఎం ఈ డైరెక్టర్ చినబాబు అన్నారు గురువారం స్థానిక సింగల్ విండో కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది వైసిపి వారు ఎరువులు సక్రమంగా పంపిణీ కాలేదని టిడిపి నాయకుల పై దుస్ ప్రచారం చేస్తున్నారని వాపోయారు పార్టీలకు అతీతంగా యూరియాను సరఫరా చేసి వ్యవసాయ శాఖ అధికారులపై అపవాదాలు చేయడం భావ్యం కాదన్నారు ఎక్కడా లేని విధంగా రామచంద్రపురం మండలంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించిన ఘనత టిడిపి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ చౌదరి, టిడిపి నాయకులు రావిళ్ళ గిరిబాబు, కోర హరి ప్రసాద్ నాయుడు, మురళీమోహన్ రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం దంపతుల పెళ్లిరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కూటమి పార్టీ నేతలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,అమృత సరళ దంపతులకు పలువురు కూటమి పార్టీ నాయకులు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం సాయంత్రం సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నివాసంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,అమృత సరళ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,నాయుడుపేట ఏఎంసి చైర్మన్ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి,నెలవల రాజేష్,అవధానం సుధీర్ పలువురు నాయకులు నెలవల సుబ్రహ్మణ్యం దంపతులకు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.





## జిల్లాలో విద్యాభివృద్ధి కోసం యుటిఎఫ్ చిత్తశుద్ధితో పనిచేస్తుంది

**– యు టి ఎఫ్ నాయకులు**

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కె రాజేంద్రప్రసాద్ ని గురువారం చిత్తూరు జిల్లా యు టి ఎఫ్ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు ఇస్తామని, ప్రభుత్వ విద్యాభివృద్ధి కోసం యుటిఎఫ్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోయుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మణిగండన్, జిల్లా గౌరవ అధ్యక్షులు పి.సుధాకర్ రెడ్డి,జిల్లా సహాధ్యక్షులు కే రెడ్డప్ప నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్పీ బాషా,జిల్లా కార్యదర్శిలు డి ఏకాంబరం, ఎం పార్థసారథి,కే గణేష్ కుమార్ నాయకులు వి.సాధన కుమార్, వాసుదేవ పిళ్ళై, రవీంద్ర, ఎస్సీ రాజేష్ కుమార్, చిరంజీవి, ఎస్ భాను ప్రకాష్, ముని కృష్ణయ్య,సతీష్ కుమార్, రమేష్,జానకి రామయ్య, సురేష్ బాబు, డి సర్దార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు 20 వేల మంది స్థానికులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలి

**– 16న జరిగే టీటీడీ పాలకమండలి సమావేశంలో సానుకూల నిర్ణయం వెల్లడించాలి**

**– లేకుంటే 17న టిటిడి పరిపాలన భవనం వద్ద ఆందోళన చేపడతాం**

**– కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి పాదాల చెంత ఉన్న స్థానిక ప్రజలకు వైకుంఠ ద్వార దర్శనంలో రోజుకు 20వేల మందికి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి పరిధిలో ఉన్నవారు ఇక్కడ నివసించడం అదృష్టంగా భావిస్తారని వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ ద్వార దర్శనం చేయాలని పరితపిస్తారని చెప్పారు. ఈ సమయంలోనే గోవింద మాలను కూడా ధరించి నియమనిష్టలతో స్వామివారి దర్శనానికి తరలి వస్తారని అన్నారు. అయితే టీటీడీ గోవింద మాల ధారణ భక్తులకు ఎలాంటి ప్రత్యేక సౌకర్యాలు దర్శనాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైకుంఠ ద్వార దర్శనానికి దేశం నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు వచ్చినా స్థానికంగా ఉన్నవారికి ఎక్కువ అవకాశం కల్పించే దిశగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీటీడీకి సూచించారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజున ఆన్ లైన్ లో 23 లక్షల మంది నమోదు చేసుకున్నారని అందులో 80 వేల మంది స్థానికులు ఉంటే టీటీడీ నిర్వహించిన డిప్ ద్వారా ఎంపిక చేసిన 2 లక్షల 19 వేలమందిలో స్థానికులకు వంద మందికి కూడా వైకుంఠ ద్వార దర్శనభాగ్యం దక్కినట్లు లేదనితెలిపారు. వైకుంఠ ఏకాదశి ని భక్తి శ్రద్ధలతో జరుపుకునే స్థానిక ప్రజలకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాల్సిన బాధ్యత టీటీడీపై ఉందని తెలి యజేసారు. స్థానికులకు రోజుకు కనీసం 20 వేల మందికి వైకుంఠ ద్వార దర్శనం కల్పించేలా టీటీడీ ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తమకు వైకుంఠ ద్వార దర్శన భాగ్యం కలుగుతుందో లేదో అనే ఆందోళనలలో స్థానిక ప్రజలు ఉన్నారని తెలిపారు. టీటీడీ పాలకమండలిలో స్థానికుడు, శ్రీవారి భక్తుడు అయిన భానుప్రకాష్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, అలాగే స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎంపీ పనబాక లక్ష్మీ ఉన్నా స్థానిక ప్రజలు, భక్తుల ఆవేదనను అర్థం చేసుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఈవిషయంపై టీటీడీ చైర్మన్, ఈఓలతో చర్చించాలని, ఈనెల 16న జరిగే టీటీడీ పాలకదలి సమావేశంలో దీనిపై ప్రత్యేకంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునేలా చూడాలని కోరారు. లేనిపక్షంలో శ్రీవారి భక్తులతో కలసి 17వ తేదీన టిటిడి పరిపాలన భవనం వద్ద ఆందోళన చేపడతామని స్పష్టం చేసారు.



## ఎస్.వి. యు డిగ్రీ 4వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ఎంవిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణం సమీపంలోని సాయి నగర్ లో గల ఎం.వి.ఆర్ డిగ్రీకళాశాల విద్యార్థులు గురువారం విడుదలైన ఎస్. వి. యు డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలలో అద్భుత ప్రతిభను కనబరచి పలమనేరు పట్టణంతో పాటు, యూనివర్సిటి మొదటి స్థానంలో నిలిచారు. బీకాం (గ్రూపు నందు యు.నజీరా 9.62, పి. రమ్య 9.45 , పి. పూజిత 9.34, టి. శిరిషా 9.33, ఎస్. హుజైఫా సుల్తానా 9.15, పి. పవిత్ర 9.13, ఎన్. శ్రావణి 9.09, %ా%. ఐమన్ ఫాతీమా 9:06, %దీజా% నందు ఏ.హిమ బిందు 9.34, ఎన్. లయ 9.09 బి బి ఏ నందు పి. హారతి 9.12, కె. హరికృష్ణ 9.00 బీఎస్సీ నందు కే. శైలజ 9.00 జిపిఏ పాయింట్లతో ప్రభంజనం



సృష్టించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఎం.వి.ఆర్ డిగ్రీకళాశాల కరస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి , ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ, అభినందించారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## గ్రామాల్లో కొత్త వెలుగులు.. ప్రగతిపథంలో పల్లెలు.

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో గ్రామాల్లో కొత్త వెలుగులను నింపి...ప్రగతిపథంలో పల్లెలు అభివృద్ధి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రజల జీవితాల్లోస్పష్టమైన మార్పును తీసుకొచ్చే పలు కీలక కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రతి గ్రామంలోనూ ఎల్ఈడి వెలుగులు అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో కుప్పం ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం కుప్పం మండలం ప్రజలకు ఎల్ఈడి బల్బులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ బల్బుల ద్వారా విద్యుత్ ఆదా చేయడంతో పాటు ప్రతి గ్రామంలోనూ విధి వెలుగు ప్రచారించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, కడ అడ్వైజర్ నెంబర్ రాజ్ కుమార్, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, రూరల్ పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్, రెస్కో చైర్మన్ ప్రతాప్, రెస్కో డైరెక్టర్ మురళి ,క్లస్టర్ శ్రీనివాసులు, క్లస్టర్ హైదర్ అలీ, మొదలియార్ డైరెక్టర్ మనీ,మాజీ క్లస్టర్ మహేంద్ర బాబు, కంగుంది సర్పంచ్ ధనశేఖర్, నడుమూరు సర్పంచ్ జెకే సంతోష్ ,కోక్లస్టర్ వేడి నియోజకవర్గ ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలాజీ , కుప్పం మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, వెండుగంపల్లి రమేష్ కుప్పం మండల సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు,నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## ప్రజా పాలనలో కూటమి ప్రభుత్వం విఫలం:పెద్దిరెడ్డి

**రొంపిచెర్ల మేజర్న్యూస్:** ప్రజా పాలనలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన రొంపిచెర్ల మండలంలో శుక్రవారం పర్యటించి వైఎస్సార్సీపీ కార్యకర్తల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలు పేరుతో ప్రజలను సీఎం చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు తూతూ మంత్రంగా అమలు చేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మాత్రమే అందే విధంగా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం ప్రజలకు బాగా అర్థం అయింది అన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలు, రైతులు, ఉద్యోగులు ఇప్పటికే విసిగిపోయారని అన్నారు. 18 నెలలకే ఇంత వ్యతిరేకత కనబడడం నేను ఎక్కడా చూడలేదన్నారు. ప్రజలకు, రైతులకు, ఉద్యోగులకు మళ్ళీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, పులిచెర్ల ఎంపీపీ సురేంద్ర రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్ఆర్సీపీ నాయకులు చెంచురెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సలీం బాషా, చింతల ద్వారకనాథ రెడ్డి, శేఖర్ రెడ్డి, డాక్టర్ శ్రీనాథ్, కోటా వెంకటరమణ, మహబూబ్ బాషా, అల్లాబక్షు, శ్రీనాథ నాయుడు, కమలాకర్ రెడ్డి, హరిక్రిష్ణా రెడ్డి, సదా శివ రెడ్డి, యుగంధర్ రెడ్డి, అమరనాథ రెడ్డి, సిద్ధరామి రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, పెద్దిరెడ్డి దేవేంద్ర రెడ్డి, వెంకట రత్నం, నీరజాక్షులు, రెడ్డెప్ప రెడ్డి, సురేంద్ర నాయుడు, మంజూర్, ఓబులేషు, గురునాథ్ , బావాజీ సాహెబ్, రాజా సాహెబ్, ఐడియా కాలేష, బావాజాన్, రామకృష్ణ, సైఫుల్లా ఖాన్, ఇజాజ్, బుడన్ సాహెబ్, సుధాకర్ రెడ్డి, రకీబ్, సులేమాన్, విజయ భాస్కర్ రెడ్డి, గుండ్లూరు రామచంద్రా రెడ్డి, నాగిశెట్టి రెడ్డెన్న, మస్తాన్, ఉమాపతి రెడ్డి, శివారెడ్డి, రాజేంద్ర రెడ్డి, ఖదీర్, వెంకట రత్నం, కిరణ్ కుమార్ రెడ్డి, రామనారాయణ రెడ్డి, మీనాక్షి, వెంకటేష్, వెంకటరమణ రెడ్డి, ఖలీల్, బబ్లూ, శ్రీకాంత్, సబిల్, మస్తాన్, నస్రుద్దీన్, నిజాముద్దీన్ పాల్గొన్నారు.



## పెళ్లకూరు మండలంలో వ్యవసాయ పనుల్లో రైతులు బిజీ

**పెళ్లకూరు మేజర్న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో చెరువులు, కాలువలు, పొలాలు నీటితో నిండిపోయాయి. ఈ మేరకు మండలంలో ఉన్న రైతులు రబీ సీజన్లో వ్యవసాయ పనుల్లో బిజీ ఐపోయారు. మండలంలో ఉన్న 24 పంచాయతీలకు దాదాపు వేల హెక్టర్ లో రైతులు వరి సాగు చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు నారు మడులు వేసి వరి సాగు ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాటిన వరి మునిగిపోయాయి. దీంతో రైతులు మళ్ళీ ట్రాక్టర్ తో దుక్కి దున్ని వరి సాగు చేశారు. మండలంలోని పునబాక,చెంబేడు,సీయన్ పేట తదితర ప్రాంతాల్లో మాత్రం వరి సాగు మొదటి దశలో పురుగుమందులు పిచికారి చేస్తున్నారు. అదేవిదంగా మండలంలో ఉన్న రైతులు నారు వరి సాగులో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతున్నారు. కష్టపడిన పంటకు గట్టి గిట్టుబాటు ధర రావాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

